

లతీఫ్ సాహెబ్ గుట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

నేటి నుంచి

లతీఫ్ సాహెబ్

ఉర్సు ఉత్సవాలు

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

• 9లో



epaper.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నల్లగొండ

20

గురువారం 4 జనవరి 2018



స్థానిక సమరానికి సన్నద్ధం

- సర్పంచుల పదవీకాలానికి మిగిలింది ఆరు నెలలే...
- ఎన్నికల సన్నాహాల్లో అధికార యంత్రాంగం
- ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో మార్పులు
- విద్యార్హతతో పాటు కఠిన నిబంధనలు
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

నల్లగొండ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : స్థానిక సంస్థల్లో ప్రధానమైన సర్పంచుల పదవీకాలానికి మిగిలింది ఇక ఆరు నెలలే.. కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల సంఖ్య పెంపు చర్యలు కూడా చేపట్టింది. దీనితో పాటే అధికార యంత్రాంగం ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది.. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది.. రాష్ట్ర నాయకులు గ్రామాల గుమ్మాలు తట్టేందుకు సిద్ధం అవుతున్నారు..

ఆశ చూపితే అంతే...

ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం.. ఓటుకు నోట్లను పంచినా.. ప్రలోభపెట్టినా కఠినంగా వ్యవహరించాలని భావిస్తోంది.. ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ కు నివేదిక అందించిన తరువాత చర్యలు ఉండేవి.. తాజాగా జిల్లా అధికారులకు చట్టపర అధికారాలను కట్టబెట్టేందుకు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

బ్యాలెట్ బాక్సుల కొరత

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1552 పంచాయతీలకు 19 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ యంత్రాలు కాకుండా బ్యాలెట్ పేపర్లను వాడతారు.. వివిధ దశల్లో నిర్వహించే పోలింగ్‌కు ప్రతి పంచాయతీకి బ్యాలెట్ బ్యాక్సులు తప్పనిసరి. ఈ నేపథ్యంలో అదనంగా ఉమ్మడి జిల్లాకు 3 వేలకు పైగా బాక్సులు అవసరం అవుతాయి. దీంతో కర్ణాటక రాష్ట్రం నుంచి వీటిని దిగుమతి చేసుకోనున్నారు. ఇందుకు బడ్జెట్ రావాల్సి ఉన్నట్లు సమాచారం. అనంతరం అధికారులను ఎంపిక చేసి ఎన్నికల ప్రక్రియపై శిక్షణ ఇవ్వనున్నారు.

వివరాలు స్ప్రెడ్‌లో...

డిండిలో పోస్టల్ డిపాజిట్లు

రూ.70 లక్షలు స్వాహా

కుచ్చుటోపీ పెట్టిన ఏజెంట్

లబోదిబోమంటున్న డిపాజిటర్లు

6

గ్రామీణ బ్యాంకు కుంభకోణంలో

ఫీల్డ్ ఆఫీసర్ అరెస్టు


రూ. 25లక్షల విలువైన ఆస్తులు సీజ్

ముగ్గురు మహిళలకు రిమాండ్

నల్లగొండ జిల్లా గ్రంథాలయం

విజ్ఞాన భాండాగారం

69,989 పుస్తకాలు స్ప్రెడ్‌లో...



పనిభారంతో

కనుమరుగవుతున్న

నిఘా

ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలు

జిల్లాల పునర్విభజనతో సిబ్బంది కొరత

బందోబస్తులకే విలువైన సమయం

తగ్గిపోయిన నైట్‌బీట్లు, పెట్రోలింగ్

వందమందికి 45మందే...

2



9

ప్రతి మొక్కను

సంరక్షించాలి

సీఎంవో ఓఎస్డీ ప్రియాంక వర్గీస్

ఓడీఎఫ్ పట్టణాలుగా

నల్లగొండ, మిర్యాలగూడ

ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 20



3

ఫ్లోరైడ్ బాధితులకు

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఎన్ఆర్ఐల ద్వారా ఆర్థికంగా ఆదుకునేందుకు కృషి

ఎన్ఆర్ఐ జలగం సుధీర్... ఫ్లోరైడ్ ప్రాంతాల్లో పర్యటన



పనిభారంతో.. కనుమరుగవుతోన్న.. నిఘా



ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలు ▸▸ జిల్లాల విభజనతో సిబ్బంది కొరత

బందోబస్తులకే విలువైన సమయం ▸▸ తగ్గిపోయిన నైట్‌బీట్లు, పెట్రోలింగ్

వందమందికి 45మందే పనిచేస్తున్న పరిస్థితి

నల్లగొండ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాపలా కాయాల్సిన పోలీసు కన్ను పనిభారంతో మూతపడుతోంది. జిల్లాల విభజనతో సరిపడా సిద్బ్బందిలేక నానా అగచాట్లు పడుతున్నారు. వందమంది పని చేయాల్సిన చోట 45మందితోనే నెట్టుకొస్తున్న పరిస్థితి. సిబ్బంది కొరతకు తోడు రాష్ట్రంలో మంచి, చెడు ఏది జరిగినా బందోబస్తు పేరుతో సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి. ఉన్న అరకొర సిబ్బంది, గనX మెన్లు, రైటర్లు, గార్డులు, కోర్టు పనులపై వెళ్తోన్న పరిస్థితి. దీంతో పోలీసుల ప్రధానవిధి నైట్‌బీట్‌పై శ్రద్ధ తగ్గిపోయింది. ఫలితంగా జిల్లాలో నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయి. డేపెట్రోలింగ్, స్టేషనX వాచX అనేవి నామమాత్రంగా మారాయి. బాధ్యతల భారంతో తండ్రి కర్మ కార్యక్రమాలకు కిందిస్థాయి సిబ్బంది హాజరయ్యే పరిస్థితిలేని ఉదంతాలు జిల్లాలో కనిపిస్తున్నాయి. వేళ్ల మీద లెక్కపెట్టే సిబ్బంది వరుసగా రాత్రివేళ బీట్ డ్యూటీలు చేస్తుండటంతో శారీరకంగా, మానసికంగా అలసిపోయి నిఘా నిద్రపోతోంది.

జిల్లాల విభజనతో సిబ్బంది కొరత

జిల్లాల విభజనతో పాలన మరింత మెరుగుపడుతోందని ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే జిల్లాలను విభజించి రెండేళ్లు పూర్తయిన ఆమేరకు సిబ్బందిని భర్తీ చేయకపోవడంతో జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా మారింది. వంద మంది పనిచేయాల్సిన చోట 45మందితో పనిని నెట్టుకొస్తున్నారు. హైవేపై ఉన్న ఒక పోలీస్‌స్టేషనX లో 30మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా జిల్లాల విభజనతో, బదిలీలతో 20మంది మిగిలారు. 20మందిలో అటాచX మెంట్ (సర్దుబాటు)పేరుతో ఆరుగురు ఇతర పోలీస్ స్టేషనX లో పనిచేస్తున్నారు. 14 మంది ఉండగా ముగ్గురు రైటర్లుగా, ఇద్దరు కోర్టు పనుల పైనా, ఒకరు మెడికల్ కేసుల పైనా, మరొకరు ఐడీ పార్టీ, ఇద్దరు కోర్టు కానిస్టేబుళ్లు, ఇద్దరు వాచX మెనX లు ఎక్కడికక్కడ ఉన్న దాంట్లో పంచడంతో అసలు డ్యూటీలు చేసే పరిస్థితి లేకుండాపోయింది. పోలీస్ శాఖలోనే నిర్మాణ పరంగా లోపాలున్నాయి. సర్కిల్ ఇనX స్పెక్టర్, డీఎస్పీ కార్యాలయం ఏర్పాటుచేసి అధికారులను కేటాయిస్తున్న ఆశాఖ సిబ్బందిని కేటాయించకపోవడం గత కొన్నేళ్లుగా వస్తోంది. దీంతో పెద్ద ఆఫీసర్లకు మండలాలనుంచి సిబ్బందిని సర్దుబాటు చేసుకుంటూ వస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లోకి గస్తీకోసం వెళ్లాల్సిన కానిస్టేబుళ్లు అధికారుల వద్ద ఉండాల్సిన పరిస్థితి. జిల్లాల విభజనకు ముందు ఒక ఎస్పీ, ఒక కలెక్టర్ ఉండేవారు. సీఎం వస్తే వారే పర్యవేక్షించే వారు. జిల్లాల విభజన తర్వాత ఉమ్మడి జిల్లాలో సీఎం పర్యటన ఉంటే మూడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తప్పనిసరి హాజరుకావాల్సిందే. దీంతో అదనంగా ఎస్పీ, కలెక్టర్ వచ్చినా క్షేత్రస్థాయిలో వారికి అవసరమైన సిబ్బందిని కేటాయించలేదు. దీంతో ఉన్న దాంట్లో నుంచే కొత్తగా వచ్చిన ఎస్పీలు, కలెక్టర్లకు గనX మెనX లను కేటాయిస్తున్న పరిస్థితి. స్థానికంగా సిబ్బంది కొరత ఉండగా ఇక బందోబస్తు పేరుతో అత్యధిక మందిని ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. ఇటీవల కాలంలో చూస్తే జిల్లాలో సుమారు 1,150మంది సిబ్బంది ఉంటే హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనానికి జిల్లానుంచి 800 మందిని బందోబస్తు పేరిట తరలించారు. ట్రంప్ కుమార్తె ఇవాంక హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలోనూ జిల్లా సిబ్బందినే సర్దుబాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఘర్షణ చెలరేగింది. దీనికీ జిల్లానుంచి 80మందిని బందోబస్తుకు పంపారు.

నిద్రపోతున్న నిఘా

జిల్లాల విభజన, బందోబస్తుల పేరిట సిబ్బందిని సర్దుబాటు చేసుకుంటూ పోవడంతో పోలీసుల ప్రధాన విధులపై భారం పడి జిల్లాలో నిఘా నిద్రపోతున్న పరిస్థితి. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులకు ప్రధానంగా నైట్ బీట్, ఉదయంపూట పెట్రోలింగ్, పోలీస్‌స్టేషనX వాచX , ఇన్వెస్టిగేషనX విధులు ఉంటాయి. ఇవి పోలీస్‌శాఖకు గుండెకాయవంటివి. రాత్రివేళ దొంగతనాలు, దోపిడీలు, హత్యలు జరగకుండా ప్రజలు సుఖంగా నిద్రపోవాలంటే నైట్‌బీట్ అనేది ప్రధానమైంది. పోలీసులు కన్ను మూయకుండా తమకు కేటాయించిన ప్రాంతాల్లో తమదైన రీతిలో డేగ కన్ను పెడితేనే జనం ప్రశాంతంగా నిద్రపోతారు. అలాంటిది సిబ్బంది లేకపోవడంతో నల్లగొండ పట్టణంలోని వనX టౌనX పరిధిలో సుమారు 12 నైట్‌బీట్లు వేయాల్సి ఉండగా ప్రధానంగా ఐదు బీట్లపై దృష్టి పెట్టి మిగతా వాటిని వదిలేస్తున్న పరిస్థితి. రోజు మరిచి రోజు బీట్ డ్యూటీ చేసిన సిబ్బందే మళ్లీ మళ్లీ అదే విధులు నిర్వహిస్తుండటంతో శ్రద్ధ లోపించి అలసటకు గురై నిద్రపోతుండటం కన్పిస్తోంది. పగటివేళ పెట్రోలింగ్ చేయాల్సి ఉంటుంది. పాత నేరస్తులు ఎక్కడ ఉన్నారు, వారు ఏం చేస్తున్నారు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారు అనే విషయాలను ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించాలి. ఏమాత్రం తేడా వచ్చినా వెనువెంటనే విచారణ ప్రారంభించాలి. కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు పట్టణంలోకి వచ్చారంటే పగటిపూట పెట్రోలింగ్ సిబ్బంది వారిని లోతుగా విచారించాలి. సిబ్బంది కొరత మూలంగా పెట్రోలింగ్ అనేది ముఖ్యమైన రోజులకే పరిమితమవుతోంది. విచారణ అనేది మరో ప్రధానమైన అంశం. పోలీస్ అధికారులు బందోబస్తు డ్యూటీల్లో వెళ్లడంతో విచారణ కేసులు స్థానికంగా పేరుకుపోతున్నాయి. బందోబస్తు విధుల్లోకి వెళ్లిన వారు తిరిగి పోస్టింగు ప్రాంతానికి వచ్చి విధుల్లోకి చేరేసరికి పూర్తిగా అలసిపోతున్నారు. కొండలా పేరుకుపోయిన విచారణ తప్పించుకునే పరిస్థితి లేకపోవడంతో వాటిని ఏదోలా పూర్తి చేయాలన్న కోణంతో వెళ్తుండటంతో సమగ్ర విచారణకు తావులేకుండా పోతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పై స్థాయి అధికారులు తలొగ్గుతున్నారు : ఓ ఎస్ఐ

పోలీస్ విధులు నిర్వహించడం ఇబ్బందిగా మారింది. ప్రతి కేసు విషయంలో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువైంది. దీంతో విధులు నిర్వహించలేకపోతున్నాం. పైస్థాయి అధికారులు అధికారపార్టీ నాయకులకు తలొగ్గుతున్నారు. దీంతో తమపై అనేక రకాలుగా ఇబ్బందులు ఉంటున్నాయి. పైస్థాయి అధికారులు మామూళ్లు కావాలని ఏదో ఒక రకంగా ఇబ్బందులు పెడుతున్నారు. వారి కోసమైనా అవినీతికి పాల్పడాల్సి వస్తోంది. లేదంటే పోస్టింగ్ లేకుండా చేస్తున్నారు. పైస్థాయి అధికారులు పలు సందర్భాల్లో దూషిస్తున్నారు. ఎదురుతిరిగి ప్రశ్నించలేకపోతున్నాం. ప్రతికేసు విషయంలో అధికార పార్టీ నాయకులు, పైస్థాయి అధికారుల ఒత్తిళ్లు ఉండడంతో కేసులను నీరుగార్చాల్సి వస్తుంది.

ఫిబ్రవరిలో సిబ్బంది సమస్య తీరుతుంది



సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. ఫిబ్రవరిలో కొరత ఉన్న సిబ్బంది జిల్లాకు రానున్నారు. ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్నారు. అయితే ఉన్న సిబ్బందిలో రక్షణకు సంబంధించి ఎక్కడా రాజీ పడటం లేదు. ప్రధాన బీట్లు, అంశాలపై ఉన్న సిబ్బందితోనే సర్దుబాటు చేస్తున్నాం.

డివి. శ్రీనివాసరావు, ఎస్పీ, నల్లగొండ



మునగ రుచులు.. బహుదూరం



పెరిగిన ధరలు ▸▸ తగ్గిన దిగుబడితో కనుమరుగవుతున్న కాయ

ఆత్మకూర్(ఎస్), జనవరి 3: ఎందందు చూసినా.. అందందే ఒదిగిపోయే కాయగూరల్లో మునగ ఒకటి. టమాటతో చేసినా, పప్పులో వేసినా దాని రుచిలో మాధుర్యం అమోఘం. ఘుమఘుమలతో నోరూరించే ఆ మునగ రుచులు రోజురోజుకూ దూరమవుతున్నాయి. మునగకాయ సాగు తగ్గడంతో ధరలు ఆకాశాన్నంటాయి. రూ.10కు ఐదునుంచి 10వరకు వచ్చే మునగకాయలు మూడు నెలలుగా ఒక మునగ కాయకు రూ.10నుంచి రూ.15వరకు వెచ్చించాల్సి వస్తోంది. దీంతో ఎంతో ఇష్టమైన మునగ సాంబారులో మునగకాయలు వేయడం మర్చిపోతున్నారు. సాధారణ ఇండ్లలోనే కాకుండా శుభకార్యాల్లోనూ, విందుల్లోనూ శాఖాహార, మాంసహార భోజనాలు ఉన్నప్పటికీ మునగకాయ సాంబారు లేనిది ముద్ద కూడాదిగదు. అలాంటి మునగకాయలు మూడునెలలుగా తేవడం మర్చిపోయారు. గతంలో అన్ని గ్రామాల్లో దాదాపు మునగ సాగు చేసేవారు. మునగ తోటలకు భారీగా చీడ పీడల సమస్య రావడంతో మునగసాగును రైతులు తగ్గించారు. దూర ప్రాంతాలనుంచి వచ్చే మునగకాయలకు దిగుబడి, రవాణా, అదనపు భారంతో ధరలు అమాంతం పెంచేశారు. ఒక సందర్భంలో మార్కెట్‌లో ఎక్కువ ధర పెట్టడానికి సైతం ఉన్నా దొరికే పరిస్థితిలేదు.



ధర పెరిగినా.. దొరకడం లేదు

మునగకాయలు శాఖాహార వంటకాల్లో తరచూ వాడేవాళ్లం. మూడు నెలలుగా మార్కెట్‌లో మునగకాయల ధరలు బాగా పెరిగినప్పటికీ కొనుగోలు చేయడానికి వెళ్తే దొరకడం లేదు.

మద్దెల ఉపేంద్ర , గృహిణి

ఫ్లోరైడ్ బాధితుల కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

- ఆర్థికంగా ఆదుకోవడానికి కృషి చేస్తాం: ఎన్‌ఆర్‌ఐ జలగం సుధీర్
- మర్రిగూడను సందర్శించిన ఎన్‌ఆర్‌ఐ బృందం
- కంటతడి పెట్టిన ఫ్లోరైడ్ బాధితులు

మర్రిగూడ, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ఫ్లోరైడ్ బాధితుల కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రవాస భారతీయులైన జలగం సుధీర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ప్రవాస భారతీయులు మద్దాలి కిరణ్‌కుమార్, దేవ రమేష్‌లు అన్నారు. బుధవారం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మర్రిగూడ మండలం శివన్నగూడ, వట్టిపల్లి, డిండి ఎత్తిపోతల చర్లగూడెం రిజర్వాయర్‌ను పరిశీలించి ఫ్లోరైడ్ బాధితులను, వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రత్యేక ఆసుపత్రిని నిర్మిస్తే ఎన్‌ఆర్‌ఐ తరుపున తెలంగాణ అభివృద్ధి ఫెడరేషన్ అమెరికా, తెలంగాణ అసోసియేషన్, ప్రవాస భారతీయ అసోసియేషన్ ద్వారా నిధులు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ఫ్లోరైడ్ బాధితుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో అమెరికా టీడీఎఫ్ సంస్థతోపాటు మరికొన్ని సంస్థలు 80వేల డాలర్లను ప్రకటించించాయని గుర్తు చేశారు ఫ్లోరైడ్ బాధితుల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తే కొంతమేరకు ఫ్లోరైడ్ బాధితుల సమస్య పరిష్కారం అవుతుందన్నారు.



ఫ్లోరైడ్ బాధితుడు స్వామితో మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఐ బృందం సభ్యులు

కంటతడి పెట్టిన ఫ్లోరైడ్ బాధితులు..

ప్రవాస భారతీయ బృందం వట్టిపల్లి, శివన్నగూడలోని ఫ్లోరైడ్ బాధితులైన అంశల స్వామి, మాధగోని తిరుపతమ్మను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటుండగా బాధితులు ఎన్‌ఆర్‌ఐ బృందాన్ని చూసి కంటతడి పెట్టారు. ప్రభుత్వం మాకు ఇస్తున్న పింఛన్ రూ.1500లు చాలడంలేదని, అదేవిధంగా మండలానికి కృష్ణాజలాలు సరఫరా అవుతున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణలోపంతో సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతోందన్నారు. దీంతో ఫ్లోరైడ్ నీటినే తాగే దుస్థితి ఏర్పడుతోందని వాపోయారు. అనంతరం ఈ బృందం సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పలు సంక్షేమ పథకాలు సంతృప్తి కలిగిస్తున్నాయన్నారు. అయితే సీఎం కేసీఆర్‌ను ఫ్లోరోసిస్ సమస్యలపై కలువగా ముందు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై రాయబారిగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించమని సీఎం సూచించారని వారు తెలిపారు. అయితే ప్రభుత్వం చేపడుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ ఫ్లోరైడ్ బాధితులు ఎదగడానికి పోషక పదార్థాలు రావడం లేదని, వైద్యసేవలు కూడ అందడంలేదని సీఎంకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. వారి వెంట ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఫ్లోరైడ్ నాలెడ్జి వ్యాక్సిన్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ సద్దగురు ప్రసాద్‌లు ఉన్నారు.



ఫ్లోరైడ్ బాధితుడితో మాట్లాడుతున్న బృందం సభ్యులు



తిరుపతమ్మతో మాట్లాడుతున్న బృందం

సంక్షిప్తం

యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి



నల్లగొండ విద్య, జనవరి 3: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధించేందుకు కష్టపడి సాధన చేయాలని ఎంజీయూ పరీక్షల నియంత్రణాధికారి డా. ఆకుల రవి అన్నారు. పట్టణ పరిధిలోని చర్లపల్లిలో ఉన్న డీవీఎం కళాశాలలో విద్యార్థులు బుధవారం ఏర్పాటు చేసిన గెట్ టు గెదర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఈ దశలోనే అనుకున్న విధంగా తమ ప్రవర్తనను మలచుకొని ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట అర్బన్, జనవరి 3: కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా పీజీ, డిగ్రీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట జిల్లాలోని శ్రీవినాయక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీకి ఈనెల 25వరకు, డిగ్రీకి 11 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. 9696146146ను సంప్రదించాలన్నారు.

హత్యాయత్నం కేసులో తండ్రీకొడుకులకు జైలుశిక్ష

మిర్యాలగూడ లీగల్, జనవరి 3: ఇద్దరి పొత్తులో ఉన్న తాటిచెట్టు వివాదంలో సోదరుడిపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో తండ్రీకొడుకులకు న్యాయస్థానం జైలుశిక్ష, జరిమానా విధించింది. మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామానికి చెందిన అనుముల వెంకటయ్య, అనుముల సతీష్‌లపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలుశిక్ష, రూ.500ల చొప్పున జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఐ.శైలజాదేవి బుధవారం తీర్పు చెప్పారు. మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామానికి చెందిన సోదరులైన అనుముల శ్రీను, అనుముల వెంకటయ్యలకు పొత్తులో ఉన్న పొలంలోని తాటిచెట్టు విషయమై ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణను మనసులో పెట్టుకొని 2014 మార్చి 25న అనుముల వెంకటయ్య అతని కుమారుడు సతీష్, కిరణ్‌లు అనుముల శ్రీను ఇంట్లోకి ప్రవేశించి కర్రలు, గొడ్డళ్లతో దాడి చేసి గాయపరిచారు. అడ్డువచ్చిన శ్రీను భార్య విజయలక్ష్మిని కూడా కొట్టారు. బాధితుడి ఫిర్యాదుమేరకు అప్పటి రూరల్ ఏఎస్ఐ డి.వెంకటరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా ఎస్ఐ ఎం.రాహుల్‌దేవ్ దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు వారి విచారణలో సదరు తండ్రీకొడుకులైన అనుముల వెంకటయ్య, సతీష్‌లపై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష, జరిమానా విధించారు. మూడో నిందితుడైన కిరణ్‌పై నేరం రుజువుకాకపోవడంతో కోర్టు అతన్ని నిర్దోశిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పీపీ ఎండీ. తాజుద్దీన్ కేసు వాదించారు.

పేద విద్యార్థుల కోసమే మధ్యాహ్న భోజనం

ఎస్ ఫౌండేషన్ చైర్మన్ సునితాజగదీష్‌రెడ్డి



భోజనపథకాన్ని ప్రారంభిస్తున్న సునితాజగదీష్‌రెడ్డి

హాలియా, జనవరి 3: పేద విద్యార్థుల కోసమే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నామని ఎస్ ఫౌండేషన్ చైర్మన్, మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునిత పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంతకండ్ల సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పేదవిద్యార్థులు అర్ధాకలితో కళాశాలకు వస్తుంటారని, వారి ఆకలి తీరిస్తే మరింత ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి చేరే అవకాశం ఉందన్నారు. దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలోని 185 మంది విద్యార్థులకు 60 రోజుల పాటు భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య, ఆర్ఐవో హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ అస్మద్ తయ్యాబా, టీఆర్ఎస్ నాయకులు ఎంసి.కోటిరెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, రావుల చినభిక్షం, కెవి.రామారావు, కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 3: సాగర్ కాల్వల ద్వారా వారబందీ విధానంలో విడుదల చేస్తున్న కృష్ణా జలాలు పొలాలకు చేరకపోవడంతో ఆగ్రహించిన రైతులు ఎన్నెస్పీ ఎస్ఈ కార్యాలయాన్ని బుధవారం ముట్టడించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, ముల్కలకాల్వ మేజర్ పరిధిలోని ఆయకట్టు భూములకు చుక్కనీరు చేరలేదన్నారు. దీంతో గ్రామపరిధిలో ఒక్క ఎకరం కూడా రబీ సాగుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్యూరిఫికేషన్ లో రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిన ముల్కలకాల్వ రైతుల నీటి కష్టాలను పట్టించుకునే దిక్కేలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నెస్పీ ఎస్ఈ, ఈఈలు మేజర్ కాల్వను సందర్శించి చివరి ఆయకట్టుకు నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించారు. అనంతరం ఎన్నెస్పీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్‌నాయక్, కొర్ర వెంకన్న, బ్రహ్మాచారి, మాజీ సర్పంచ్ గురువయ్య, రైతులు యాకూబ్, చిన్నమల్లయ్య, భిక్షం, ఖాజాబాబు, గంగయ్య, వీరయ్య, రామలింగం తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేపడుతున్న రైతులు

మునుగోడు

శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు

మర్రిగూడ, జనవరి 3: అయ్యప్ప స్వాములు 61 రోజులుగా చేపట్టిన దీక్షలు ముగియడంతో మండలం నుంచి అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు బుధవారం శబరిమలకు వెళ్లారు. అంతకుముందు గురుస్వామి బండి వెంకట్‌గౌడ్, మల్లేషంలు అయ్యప్ప భక్తులకు ఇరుముడికట్టి అందజేస్తుండగా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ దీక్షలు ఎంతో సంతృప్తినిచ్చిందని గురుస్వాములు తెలిపారు.

వార్తలు



సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

చండూరు, జనవరి3: మండల కేంద్రానికి చెందిన తాడిశెట్టి నర్సమ్మ ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుంది. కాగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.54 వేల చెక్కును నర్సమ్మకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తోకలి వెంకన్న, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోడి వెంకన్న, తాడిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పాండు

మర్రిగూడ, జనవరి 3: ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పిట్టల పాండు నియమితులయ్యారు. బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ నారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి పాండు కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీనివాస్ నియామకంపై హర్షం

మర్రిగూడ, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై జిల్లా టెలికమ్యూనికేషన్ మెంబర్ లపంగి నర్సింహ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మర్రిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కష్టపడి పనిచేసిన వారికే పదవులు ఇవ్వడం హర్షదాయకమని పేర్కొన్నారు. ఆయన వెంట సైదులు, రమేష్ ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు రూరల్, జనవరి3: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చలాపురం గ్రామానికి చెందిన టీడీపీ, బీజేపీ పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల నర్సింహ, రైతు సమన్వయ సమితి గ్రామ కో-ఆర్డినేటర్ గురిజ సంతోష్‌ల ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాయన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంటుతో పాటు అనేక పథకాలను తమ ప్రభుత్వం ప్రవేశ పెడుతుందన్నారు. టీఆర్ఎస్‌లో చేరిన వారిలో జిట్ట గణేష్, ఏర్పుల ఏడుకొండలు, రంజాన్, జగన్, బోయపల్లి నర్సింహ, ఏర్పుల గాలయ్య, కందుల రవి, కృష్ణ, నర్సింహ, రాజశేఖర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న కచలాపురం గ్రామస్థులు

'చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు'



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఎన్ఆర్ఐ బృందం

మర్రిగూడ, జనవరి 3: చదువుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రవాస భారతీయులైన జలగం సుధీర్, దేవ రమేష్, మద్దాలి కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని శివన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రవాసీ భారతీయ బృందం ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ బాధితుడు అంశల స్వామి చేతులమీదుగా పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై ఆసక్తి పెంచుకుని మంచి ఉత్తీర్ణత సాధించి గురువులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఫ్లోరైడ్ నాలెడ్జి యాక్షన్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ సద్గురు ప్రసాద్, ఊరుపక్క మహేందర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత...

నాంపల్లి మండల కేంద్రంలో ఆంధ్రభూమి విలేకరి పిల్లలమర్రి రాధాకృష్ణ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నందున ప్రవాస భారతీయులైన జలగం సుధీర్, దేవ రమేష్, మద్దాలి కిరణ్‌కుమార్‌లు బుధవారం రాధాకృష్ణకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా మర్రిగూడ మండలంలోని శివన్నగూడ, వట్టిపల్లి గ్రామాలకు చెందిన ఫ్లోరోసిస్ బాధితులైన అంశల స్వామి, నేర్లకంటి కిరణ్‌కు రూ.2వేలు, తిరుపతమ్మకు రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట ఫ్లోరైడ్ నాలెడ్జి యాక్షన్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ సద్గురు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

6న మంత్రి జగదీష్‌రెడ్డి గట్టుప్పలకు రాక

చండూరు, జనవరి3: మండలంలోని గట్టుప్పల గ్రామానికి ఈనెల 6న మంత్రి జగదీష్‌రెడ్డి రానున్నట్లు టీఆర్ఎస్ శ్రేణులు తెలుపుతున్నారు. 2016 దసరా రోజున గట్టుప్పల మండలం ఏర్పాటు కావాల్సి ఉంది. కానీ చివరిలో మండలం ఏర్పాటు కాకపోవడంతో నాటి నుంచి నేటి వరకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి గ్రామస్థులు సహకరించకపోవడంతో గ్రామం అభివృద్ధిలో కుంటుపడింది. కాగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇటీవల చొరవ చూపి గ్రామస్థులను మంత్రి జగదీష్‌రెడ్డి వద్దకుతీసుకెళ్లారు. మంత్రి స్వయంగా గ్రామానికి వచ్చి మండల ప్రకటనపై స్పష్టమైన హామీ ఇస్తానన్నారు. దానిలో భాగంగా ఈనెల 6 గట్టుప్పలకు రావడమే కాకుండా, గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రి కాకకోసం గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు.

449వ రోజుకు మండల దీక్షలు

మండలం కోసం గట్టుప్పల ప్రజలు చేపడుతున్న దీక్షలు బుధవారం నాటికి 449వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ సభ్యులు బీమగాని మల్లేశం మాట్లాడుతూ మండల ప్రకటన కోసం గ్రామస్థులంతా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టుప్పలను మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాపోలు సత్తయ్య, ఒడే సత్తయ్య, రమేష్ నేత, సూరేపల్లి అయోధ్య, గుర్రం వెంకటేశం, పెదగాని రాములు, మాదగోని సందీప్, ఎండి. రఫీ, గుర్రం మారయ్య, దోర్నాల శంకరయ్య, కొంగరి పాండు, మసనం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్ష చేపడుతున్న గట్టుప్పల గ్రామస్థులు

6న ఉప ఎన్నిక నామినేషన్ల ఉపసంహరణ

మునుగోడు, జనవరి3: మండలంలోని కిష్టాపురం గ్రామ ఎంపీటీసీ ఉప ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను ఈ నెల 6న నిర్వహిస్తున్నట్టు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో దాఖలైన అభ్యర్థుల నామినేషన్ల తప్పు, ఒప్పులను పరిశీలించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి డి.సీతాకుమారితో పాటు నామినేషన్ వేసిన వివిధ పార్టీల అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ-పాస్ యంత్రాల నిర్వహణపై శిక్షణ

మునుగోడు రూరల్, జనవరి3: ఈ-పాస్ యంత్రాల నిర్వహణపై చండూరు, మునుగోడు మండలాల రేషన్ డీలర్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చండూరు సివిల్‌సప్లై డిప్యూటీ తహసిల్దార్ అంబటి అంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఆయా మండలాల రేషన్ డీలర్లు అందరూ హాజరు కావాలని కోరారు.

'మూఢ నమ్మకాలపై ప్రజలను చైతన్య పరచాలి'

మునుగోడు, జనవరి3: సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలను రూపుమాపేందుకు తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్యం వంతం చేయాలని ఎస్ఐ ఎ.రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ, జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు, సామాజిక దురాచారలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సామాజిక కార్యకర్త, ప్రముఖ కళాకారుడు నరేష్ కళా ప్రదర్శనలు విద్యార్థులను ఉత్తేజపరిచాయి. జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు జనమైత్రిలో భాగంగా సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.25, బెండ 40, కాకర 30, బీర 60, ఆలుగడ్డ 20, దొండ 30, వంకాయ 20, గోకరకాయ 60, చిక్కుడు 60, టమాట 10, పచ్చిమిర్చి 30, క్యాబేజీ 10, క్యారెట్ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 75, కీరా 30, మునగ 90

గ్యాస్ సమాచారం

మునుగోడు

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్ 08681 237858, 94401 56789

నకిరేకల్

అందరూ ఆరోగ్యంతో ఉండాలి: జడ్పీటీసీ

శాలిగౌరారం, జనవరి 3: ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని శాలిగౌరారం జడ్పీటీసీ సునీత, ఆకారం సర్పంచ్ చంద్రకళ అన్నారు. ఆకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రామజ్యోతి కమిటీల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఎంపీటీసీ ఇందిర, ఉప సర్పంచ్ పాండు, ఎంపీడీవో హరీష్‌కుమార్, కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.



సంక్షిప్తం

జడ్పీటీసీ పుట్టిన రోజు వేడుకలు

కట్టంగూరు, జనవరి 3: కట్టంగూరు జడ్పీటీసీ మాద యాదగిరి పుట్టిన రోజు వేడుకలను బుధవారం కట్టంగూరులోని వీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరుపుకున్నారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వేముల వీరేశం, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.

సీపీఎం కార్యకర్త మృతి

కేతేపల్లి, జనవరి 3: మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ కార్యకర్త జటంగి పెంటయ్య (90) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. పెంటయ్య మృతదేహాన్ని సింగిల్‌విండో చైర్మన్ బొజ్జ వెంకులు, పార్టీ నాయకులు సీహెచ్ లూర్దు మారయ్య, గండు అంజనేయులు, కప్పల లింగయ్య తదితరులు నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కేతేపల్లి, జనవరి 3: ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కాసనగోడు ఎంపీటీసీ కందుల మోహన్‌కుమార్ కోరారు. మండలంలోని బొప్పారం గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామజ్యోతి కమిటీలకు ఒకరోజు శిక్షణలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగయ్య, ఉపసర్పంచ్ మల్లయ్య, మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ



వీరారెడ్డి



లింగయ్య

శాలిగౌరారం, జనవరి 3: మండలంలోని ఊట్కూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నెబోయినగూడెం, బండమీదిగూడెం, మెట్టుగూడెం గ్రామాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యానాల వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మెట్టు లింగయ్య, కోశాధికారిగా అన్నెబోయిన అంతయ్య, ఉపాధ్యక్షులుగా బుక్కరాజు యాదయ్య, కప్పల పరమేశ్, కార్యదర్శిగా బీరప్ప, కమిటీ సభ్యులుగా 13 మందిని ఎన్నుకున్నారు.

పశువైద్య శిబిరం

కేతేపల్లి, జనవరి 3: మండలంలోని తుంగతుర్తి గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 455 గేదెలు, 350 ఎద్దు, ఆవులకు టీకాలు వేశామని ఇన్‌చార్జి మండల పశువైద్యాధికారి పి.మల్లేష్ తెలిపారు.

మూసీ ప్రాంతంలో ముమ్మరంగా వరి నాట్లు

కేతేపల్లి, జనవరి 2: మండల పరిధిలోని మూసీ ఆయకట్టు, ఆయకట్టేతర గ్రామాల్లో యాసంగి వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలోని కాసనగోడు, బొప్పారం, కొత్తపేట, చీకటిగూడెం, ఉప్పలపహాడ్, కొప్పోలు, తుంగతుర్తి, చెరుకుపల్లి, భీమారం గ్రామాలు మూసీ కుడి కాల్వ ఆయకట్టు పరిధిలో ఉన్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ చివరి నాటికే మూసీ ప్రాజెక్టు నిండింది. దీంతో మూసీ కుడి కాల్వకు గత నెల 18వ తేదీ నుంచి సాగు నీటిని విడుదల చేయడంతో రైతులు వరి నాట్లలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో ఆయకట్టు భూములు జనసందోహంగా మారాయి. ఖాళీ భూమి లేకుండా సాగు చేస్తున్నారు. మొదటి విడత నీటి విడుదల గడువు మరో 10 రోజుల్లో ముగియనుండడంతో రైతులు వరి నాట్లు పూర్తి చేసే పనుల్లో ఉన్నారు. మరోవైపు మూసీ ఆయకట్టేతర గ్రామాలుగా ఉన్న కేతేపల్లి, కొర్లపహాడ్, ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం, ఇప్పలగూడెం గ్రామాల రైతులు బావులు, బోర్ల కింద గల పొలాల్లో వరి నాట్లు వేస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో రైతులు బావులు, బోర్లకింద యాసంగి సాగును ముమ్మరం చేశారు. వేసవిలో విద్యుత్ కోతలు ఉంటాయన్న భావంతో విద్యుత్ కోతల నుంచి గట్టెక్కే లక్ష్యంతో రైతులు ముందస్తుగా వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్న ఆత్రుతతో పనులు వేగవంతం చేశారు.



కేతేపల్లి మండలంలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

కాల్వల్లో చెట్లు తొలగించాలి

నకిరేకల్, జనవరి 3: ఏఎంఆర్‌పీ కాల్వల్లో పేరుకుపోయిన చెట్లను తొలగించాలని బీజేపీ కిసాన్‌మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి సామ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏఎంఆర్‌పీ, డిస్ట్రిబ్యూటరీ కాల్వల్లో నీరు వృథాగా పోతుందన్నారు. అధికారులు స్పందించి చెట్లు తొలగించడంతో పాటు గండ్లు పూడ్చి రైతులను ఆదుకోవాలన్నారు.

సమాజ సేవకు అంకితం కావాలి

కట్టంగూరు, జనవరి 3: ఉద్యోగ విరమణ పొందిన వారందరూ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని శాలిగౌరారం రూరల్ సీఐ క్యాస్ట్రో రెడ్డి, నకిరేకల్ సీఐ సుబ్బిరాంరెడ్డిలు అన్నారు. కట్టంగూరు ఏఎస్ఐ యాసుఫ్ జాని ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా మంగళవారం రాత్రి స్థానిక పోలీస్‌స్టేషన్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం



నకిరేకల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల దండ వేస్తున్న చెరుకు లక్ష్మి

నకిరేకల్, జనవరి 3: నేటి తరం మహిళలకు సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శమని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మి అన్నారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ హాస్టల్‌లో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వనం నరేందర్, గిరిలు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని టీఆర్ఎస్, టీఎస్‌యూటీఎఫ్, టీఆర్‌వీస్వీ, టీమాస్ ఫోరం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో రవీందర్, ప్రమీల పాల్గొన్నారు.

కట్టంగూరు: కట్టంగూరులోని సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్ , చిన్న పాల్గొన్నారు. .

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెట్టి శివ, కన్నెబోయిన మహేశ్, పృథ్వీలు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెంలోని కృష్ణవేణి స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు.

చిట్యాల: చిట్యాలలో టీమాస్, తెలంగాణ జాగృతి, పట్టిమర్రి ప్రభుత్వ పాఠశాల, చిట్యాల గ్రంథాలయంలో చిన్నకాపర్తి సౌమ్య విద్యా మందిర్‌లో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, మేడి నరేష్, యకారి నరేందర్, కుంభంపాటి సతీష్, మేడి హరికృష్ణ, బొడిగె విజయ్‌కుమార్, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సీఎం సహకరించాలి

చిట్యాల, జనవరి3: ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని సీఎం ఢిల్లీకి తీసుకువెళ్లాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మేడి శంకర్ మండల ఇన్ చార్జి ఎర్రసాని గోపాల్ డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని బుధవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన దీక్షలో మాట్లాడారు. దీక్షకు రైతు సంఘం నాయకులు బొంతల చంద్రారెడ్డి, అర్రూరి వీరయ్యలు మద్దతు తెలిపారు. కార్య క్రమంలో నరేందర్, కుమార్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం శాలిగౌరారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడ సునీల్, కిరణ్‌కుమార్, రాములు పాల్గొన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు.



చిట్యాలలో దీక్ష చేస్తున్న నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

చిట్యాల, జనవరి3: మండలంలోని వెలిమినేడులో ఇటీవల మృతి చెందిన కడారి మహేందర్ కుటుంబానికి యాదవ సంఘం తరపున బుధవారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దేశబోయిన బిక్షమయ్య, ఎంపీటీసీ నెల్లికంటి నర్సింహ్మ, చీమల వీరేశం, బైకని నాగరాజు, చిర్రబోయిన సత్తయ్య ఉన్నారు. కులస్థులను ఆదుకోవాలని యాదవ సంఘం ఉందని నాయకులు తెలిపారు.

పత్తికి మద్దతు ధర కల్పించాలి: వెంకటస్వామి

నకిరేకల్/కట్టంగూరు: జనవరి 3: పత్తి క్వింటాలుకు రూ.6వేలు మద్దతు ధర ప్రకటించి కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. నకిరేకల్‌లోని పత్తి మిల్లుల్లో, కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెంలో ఉన్న పత్తి మిల్లుల్లో జరుగుతున్న విక్రయాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వృద్ధుల వద్దకే వెళ్లి పింగర్ ప్రింట్ తీసుకుని ఆసరా పింఛన్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కొండగూడూరు సత్యనారాయణచారి, గోపిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, బొల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి: కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని పీఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని చౌడంపల్లి గ్రామంలోని వరలక్ష్మి కాటన్ మిల్‌ను బుధవారం సందర్శించి కార్మికులతో మాట్లాడారు. ఈ మిల్లులో ఇతర రాష్ట్రాల కూలీలకు తక్కువ వేతనం ఇస్తున్నారని ఆరోపించారు. శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట నాయకులు గోపిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, బొల్ల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.

చెక్కుల అందజేత

నకిరేకల్, జనవరి 3: పట్టణానికి చెందిన ఆలె లక్ష్మికి రూ.51 వేలు, మరో ముగ్గురికి రూ.75 వేల చొప్పున మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే వీరేశం అందజేశారు. నకిరేకల్ ఫొటో గ్రాఫర్స్ వెల్ఫేర్ సొసైటీ, తాటికల్ గ్రామంలోని లోక రక్షకుడి ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

కట్టంగూరు: మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన జ్ఞానేశ్వరి, స్వప్నలకు కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన రూ.75వేల చెక్కులను బుధవారం కట్టంగూరులో సర్పంచ్ ఐతగోని నారాయణ అందజేశారు.

వాసవీ సత్రాల సేవలు భేష్

నార్కట్‌పల్లి, జనవరి 3: పుణ్యక్షేత్రాల సందర్శన, తీర్థయాత్రలు చేసే ఆర్యవైశ్యులకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్న వాసవీ సత్ర నిర్వాహకుల సేవలు అభినందనీయమని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిగూడెంలోని వాసవీ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించి వాసవీమాతకు ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. చెర్వుగట్టులో సత్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వీ కుమార్, మీలా సోమయ్య, రంగ కృష్ణయ్య, శేఖర్, పసునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు 10 నుంచి

నాగార్జునసాగర్, జనవరి3: సాగర్ హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాల మైదానంలో ఈ నెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడా జట్లు 5వ తేది నుంచి 8వ తేది వరకు ఎంట్రీ ఫీజును చెల్లించాలని కోరారు.

శిథిలావస్థలో మోడల్ డ్యాం

» డ్యాంపైకి పర్యాటకులను అనుమతించని అధికారులు
» నిరాశతో వెనుదిరుగుతున్న వైనం
» పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరుకున్న మోడల్ డ్యాం

నాగార్జునసాగర్, జనవరి3: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో డ్యాం నిర్మాణ సమయంలో నిర్మించిన మోడల్ డ్యాం శిథిలావస్థకు చేరుకుంది. డ్యాం నమూనాను కళ్లకు కట్టినట్లు పర్యాటకులకు, ఇంజనీర్లకు చూపించేలా 1955లో పైలాన్ కాలనీలో బ్యాంకు పార్కులో మోడల్ డ్యాంను నిర్మించా రు. నేడు మోడల్ డ్యాం నిరాదరణకు గురవుతోంది. నాడు సాగర్‌కు వచ్చే పర్యాటకులు డ్యాం ఎలా నిర్మించారు, డ్యాం పనితీరును ఈ మోడల్ డ్యాంను చూసి తెలుసుకునే వారు. డ్యాంను చూడడానికి డ్యాం పైకి 2005 నుంచి పర్యాటకులను అనుమతించడం లేదు. దీంతో పర్యాటకులు డ్యాంను చూడలేక పోతున్నారు. గతంలో మోడల్ డ్యాం ద్వారా డ్యాం పనితీరును గైడ్ సహయంతో పర్యాటకులకు వివరించేవారు. కానీ సాగర్‌లోని పర్యాటక శాఖ డివిజన్ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు తరలించడంతో ఇక్కడ పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై దృష్టి సారించేవారు లేక పర్యాటక ప్రదేశాలు, పార్కులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆధునికీకరణ పేరుతో కోట్లాది రూపాయాలు ఖర్చు పెడుతున్నా సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రదేశాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మోడల్ డ్యాంను పునరుద్ధరించాలని పర్యాటకులు కోరుతున్నారు.

మోడల్ డ్యాంను పునరుద్ధరించాలి



డ్యాంను చూడడానికి డ్యాం పైకి 2005 నుంచి పర్యాటకులను అనుమతించడం లేదు. దీంతో పర్యాటకులు డ్యాంను చూడలేక పోతున్నారు. పైలాన్ కాలనీలో ఉన్న మోడల్ డ్యాంను పునరుద్ధరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలి. దీంతో సాగర్‌కు వచ్చే పర్యాటకులు డ్యాంను చూసిన అనుభూతిని పొందుతారు. అధికారులు పర్యాటక ప్రదేశాలను అభివృ ద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలి.

- యాదగిరి, సామాజిక కార్యకర్త

ప్రతిపాదనలు పంపాం

మోడల్ డ్యాం, పర్యాటక ప్రదేశాల అభివృద్ధి గురించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తాం. మోడల్ డ్యాంను పునరుద్ధరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకవస్తాం.

- రమేష్, డ్యాం ఎస్ఈ

సంక్షిప్తం



ఆల్ఫా పాఠశాలలో నాణేల ప్రదర్శన

త్రిపురారం , జనవరి3: మండల కేంద్రంలోని ఆల్ఫా పాఠశాలలో పలు దేశాల కరెన్సీ నాణేల ప్రదర్శనను ఎంపీడీవో సత్యప్రభ, ఎస్ఐ ఆరీఫ్ బుధవారం ప్రారంభించారు. నిజామ్, ఛోళా, సిల్వర్ కాయిన్స్, నేపాల్, కెన్యా, పనామా, ఇరాన్ దేశాల పురాతన, ప్రస్తుత నాణేలు, కరెన్సీని ప్రదర్శించారు. విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పాతిముస్సీసాబేగం, ప్రిన్సిపాల్ సలీం పాల్గొన్నారు.



'మరుగుదొడ్డి నిర్మించుకోవాలి'

తిరుమలగిరి(సాగర్) జనవరి 3: గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు మేరావత్ మునినాయక్ కోరారు. బుధవారం గ్రామంలో పలువురు ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జామ్లానాయక్, సైదానాయక్, నాగానాయక్, రంగా, సిరి, జ్యోతి, కొండా తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దవూర , జనవరి 3: గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ రవీంద్ర రాజుకు వినతి పత్రం అందించిన అనంతరం మాట్లాడారు. తండాలను పంచాయితీలుగా గుర్తించి, అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీచేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాగర్, శివరాజు, వాలానాయక్, సునీల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పని చేయాలి: జానారెడ్డి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జానా

హాలియా, జనవరి 3: రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి సూచించారు. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ఆవుల నరేందర్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి గుర్రం అమర్‌నాథరెడ్డి ఆధ్వర్యలో పలువురు కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జానారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గౌని రాజారమేష్‌యాదవ్, తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతు భగవాన్ నాయక్, హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీను, సుధాకర్, విజయ్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో తిలక్‌నాయుడు, చందు, సాయి, రావుల మధు, బ్రహ్మాచారి, తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి(సాగర్) జనవరి 3: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను జిల్లా అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంకెన రాంచంద్రారెడ్డి, మధుసుదన్ , సత్యానారాయణ, వెంకటేశ్వర్లు, కల్యాణి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



త్రిపురారంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న కార్యకర్తలు

హాలియా, జనవరి 3: ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ ఎమ్ఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో అనుముల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్యాక్షుడు గడుసు సైదీష్ మాదిగ, జిల్లా కార్యదర్శి బూడిద విజయ్‌మాదిగ మాట్లాడుతూ ఎంఆర్‌పీస్ నాయకులను అక్రమంగా నిర్బంధించడం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో గార్లపాటి ప్రసాద్, సోనాథం, లింగాల సాయి, ప్రసాద్, రవి, యాదయ్య, శ్రీకాంత్ , వినోద్, సతీష్, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు: మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా మండలకేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సీ ఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి బొ జ్జ చిన్నామాదిగ మాట్లాడుతూ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని అపలేరన్నారు. కార్యక్రమం లో పెద్దమాము రాంబాబు, బొర్ర మోష, ముదిగొండ వెంకటేశ్వర్లు, బొజ్జ శేఖర్, నాగయ్య, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: మంద కృష్ణ మాదిగ అక్రమ అరెస్టు నిరసనగా మండల కేంద్రంలో ఎం ఆర్‌పీఎస్ మండల శాఖ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మంద కృష్ణను విడుదల చేయక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మడుపు శ్రీనివాస్, మంద శ్రీను, చిలుముల శ్రీను, నాయకులు నరేష్, కందుల కృష్ణ, ప్రసాద్, వెంకన్న, హరీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు

కిలో రూ. టమాట: రూ.20, వంకాయ: 25, పచ్చిమిర్చి 60, బెండకాయ 30, దొండకాయ, 30, దోసకాయ 25, గోకర 50 ఆలుగడ్డ 30, చామగడ్డ 40 ఉల్లిగడ్డ 60, కీరా 60, క్యారెట్60, బీట్‌రూట్ 60.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ
ఫోన్ నెంబర్: 08680 278999
డిసెంబరు 15వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: ఎంసీఏ
- హాలియా

దేవరకొండ

దేవరకొండ » పీఏపల్లి » చింతపల్లి

డిండి » చందంపేట » నేరేడుగొమ్ము » కొండమల్లేపల్లి

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

దేవరకొండ, జనవరి 3: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ, అంకం చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, వనం బుచ్చయ్య, లింగయ్య, భగవంతరావు తదితరులు పాల్గొన్నారు.

‘సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శం’



ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళిలర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్ర

దేవరకొండ, జనవరి 3: మహిళా అభ్యున్నతికి కృషి చేసిన వీరవనిత సావిత్రి బాయి పూలే అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలో మాట్లాడారు. ముందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు ఎంత అవసరమో స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించిందని ఆమె కృషిని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, సిరందాసు కృష్ణయ్య, ప్రిన్సిపాల్ రహతX ఖానమ్, పోలిశెట్టి బిక్షపతి, సముద్రాల ధనంజయ్య, రఘురాములు పాల్గొన్నారు.

● సావిత్రిబాయి పూలే ఆశయాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కంభాలపల్లి వెంకటయ్య అన్నారు. బుధవారం దేవరకొండలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పల ఓంకార్, రాజేష్, రాజు, అరుX, సాయికిరణ్, ఎర్ర విజయ్‌కుమార్, అంకూరి వెంకటయ్య, చిత్రం యేసోబు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల, ఎస్టీ గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ముదిగొండ మురళీ కృష్ణ, లక్ష్మణ్ నాయక్‌లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలని, స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శశిదేవ్, శివరాం, రఫీ, సురేష్, శ్రీకాంతX, సోని, శిల్ప, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి ఎస్టీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వార్తలు



సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

కొండమల్లేపల్లి, జనవరి 3: మండల కేంద్రంలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటుకు పట్టణ కిరాణా మర్చంట్ అసోసియేషX ఆధ్వర్యంలో బుధవారం జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ చేతులమీదుగా సీఐ శివరాంరెడ్డి, ఎస్ఐ శంకర్‌రెడ్డిలకు లక్ష రూపాయల చెక్ అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కిరాణా మర్చంట్ అసోసియేషX అధ్యక్షుడు కిరణ్, ఆలంపల్లి విజయ్, కర్నాటి లింగయ్య, తడకమళ్ల శ్రీను, చీదేళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు రుణాలు అందజేయాలి

చింతపల్లి, జనవరి 3: రైతుల రుణాలన్నింటిని ఒకేసారి మాఫీ చేసి, కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా నాయకులు ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ భవనX లో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఉజ్జిని యుగేందర్‌రావు, పోలే వెంకటయ్య పాల్గొన్నారు.

‘అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి’

చింతపల్లి, జనవరి 3: మండలంలోని గొడుకొండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్ల యాజమాన్యంలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ వార్డు సభ్యుడు జమ్ముల వెంకటయ్య జిల్లా అధికారులను కోరారు. బుధవారం చింతపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా గ్రామంలో అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేసి రియల్టర్లు కోట్ల రూపాయలు దండు కుంటున్నారని అన్నారు. ఇటీవల ప్రభుత్వ నిభంధనలకు విరుద్ధంగా 147, 148, 149 సర్వేనెంబర్లలో అక్రమ లేఅవట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. అక్రమ లేఅవుట్లపై రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వెంటనే అక్రమ లేఅవుట్లను తొలగించి రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో గొడుకొండ్ల గ్రామ సీపీఐ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య, జి.వెంకటయ్య, పి. రాములు, సైదులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: ఎమ్మార్పీఎస్



కొండమల్లేపల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి, జనవరి 3: అక్రమ అరెస్టులతో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ఆపలేరని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వస్కుల వెంకటేష్ అన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో పాటు కార్యకర్తలు ఎస్సీవర్గీకరణ కోసం హైదరాబాద్‌లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో దీక్షలు చేస్తుంటే పోలీసులు దీక్షను భగ్నం చేసి అరెస్ట్‌చేసి జైల్‌లో పెట్టడం సరైన విధానం కాద న్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టి ఆమోదం పొందే వరకు ఉద్యమం ఆగదని హెచ్చిరించారు. కార్యక్రమంలో ఆదిరాల రమేష్, అందుగుల వెంకటేష్, జానయ్య, లక్ష్మయ్య, వస్కుల రవి, మహేందర్, బుడి గపాక కోటి, ఆకారపు సురేష్, శ్రీను, సాయిలు పాల్గొన్నారు.

డిండి: ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకులు మందకృష్ణ మాదిగ అరెస్ట్‌కు నిరసనగా ఆ సంఘం కార్యకర్తలు బుధవారం తహసీలాద్ర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడు తూ మందకృష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషX కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో రేణయ్య, బొడ్డు శ్రీకాంతX, అఖిల్, శంకర్, చింటు, కుమార్, అనిల్, వంశీ ఉన్నారు.



డిండి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



కూరగాయల ధరలు

టమాట కిలో రూ.10, ఆలుగడ్డ50, పచ్చిమిర్చి100, బెండకాయ60, కాకరకాయ60, దొండకాయ50, క్యాబేజీ 45, దోసకాయ60, క్యారెట్70, బీరకాయ50, చిక్కుడు50, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

అధికారమే లక్ష్యంగా పని చేయాలి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జానారెడ్డి

కుందూరు జానారెడ్డి

హాలియా, జనవరి 3: రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కార్య కర్తలు పనిచేయాలని సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి సూచించారు. టీఎనX ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ఆవుల నరేందర్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి గుర్రం అ మర్‌నాథరెడ్డి ఆధ్వర్యలో పలువురు కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జానారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ బలోపే తానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూతX కాంగ్రెస్ నాయకులు గౌని రాజారమేష్‌యాదవ్, తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతు భగవానX నాయక్, హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీను, సుధాకర్, విజయ్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో తిలక్‌నాయుడు, చందు, సాయి, రావుల మధు, బ్రహ్మాచారి, తదితరులు ఉన్నారు.



బధిరుల పాఠశాలలో అన్నదానం

కొండమల్లేపల్లి, జనవరి 3: మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ బధిరుల పాఠశాలలో పట్టణానికి చెందిన సుశృత గ్రామీణ వైద్యుల సంఘం కార్యదర్శి ఏరుకొండ రాము తన తల్లి బక్కమ్మ రెండో వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు బుధవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏరుకొండ ఆంజనేయులు, నిర్వాహకులు గార్ల భాస్కర్, ఎస్ఎస్‌వై సభ్యుడు నాగార్జునX రెడ్డి, రమేష్, సురేష్ పాల్గొన్నారు.



అనాథ బాలలకు బ్యాగుల పంపిణీ

నల్లగొండ కల్చరల్, జనవరి 3 : హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి నల్లగొండ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అనాథ ఆశ్రమ బాలలకు బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు సోమవరపు రాజేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి పెందోట సోము, గురుస్వామి పూలస్వామి పాల్గొన్నారు.

ధీరవనిత సావిత్రిబాయి పూలే



బీజేపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి తదితరులు

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు
- నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జయంతి
- నివాళులర్పించిన పలు పార్టీలు, సంఘాల నాయకులు

భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, కవి, రచయిత్రి సావిత్రిబాయి పూలే 187వ జయంతిని నియోజకవర్గవ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల, సంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు, ఆమె సేవలను కొనియాడారు.

నల్లగొండ టౌన్, జనవరి3 : సమాజంలోని రుగ్మతలపై అలుపెరగని పోరాటం చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రహరి రామరాజు, వైద్యుల సత్యనారాయణ అన్నారు. స్థానిక క్లాక్‌టవర్ సెంటర్‌లో గల మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 150ఏళ్ల క్రితమే స్త్రీ విద్య కోసం పోరాడారన్నారు. ప్రభుత్వం ఆమెకు సముచితమైన గౌరవం ఇవ్వలేదన్నారు. ఆమె జయంతి రోజును కేంద్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి కాంస్య విగ్రహాన్ని పార్లమెంటులో నెలకొల్పాలన్నారు. అనంతరం టీఆర్‌ఎస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, నేలపట్ల సత్యనారాయణ, కంది సూర్యనారాయణ, శంకర్, వెంకటపతి, శంకర్, ఇంద్రయ్య, సాయిబాబా, సీతారాములు, కోటప్ప, పిచ్చయ్యగౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు దుడుకు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కల్చరల్ : సావిత్రీబాయి పూలే జీవితం మహిళలకు ఆదర్శప్రాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, బైరగోని రాజయ్యగౌడ్, పాలకూరి రవి, మల్లయ్య, కృష్ణయ్య, వెంకటేశం, జీవీ.యాదవ్, వినోద, మునికుమార్, మహేష్ పాల్గొన్నారు.



మహిళా డిగ్రీ కళాశాలలో..

తిప్పర్తి : సమాజంలో దురాచారాలు, మూఢ నమ్మకాల నిర్మూలనకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ అన్నారు. జడ్పీటీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఆమె జయంతి వేడుకలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, జానయ్య, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● మండల కేంద్రంలో సీపీఎం నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రొట్టెల రమేష్, భీమగాని గణేష్, మన్నెం భిక్షం పాల్గొన్నారు.

నల్లగొండ అర్బన్ : మహిళా మేధాశక్తికి ప్రతి రూపం సావిత్రీ బాయి పూలే అని, ఆమె అడుగుజాడల్లో మహిళా లోకం పయనించాలని టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున సూచించారు. స్థానిక మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అలివేలు మంగమ్మ, పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

● ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, డైరెక్టర్ మధుసూదన్, విద్యార్థులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

కనగల్ : మండలంలో టీమాస్, బీసీ సంక్షేమ సంఘం, టీఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కనగల్ ఎక్స్‌రోడ్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు సింగం లక్ష్మీనారాయణ, టీమాస్ మండల కమిటీ నాయకులు కడారి కృష్ణయ్య, పాలకూరి శంకర్, లింగస్వామి, అక్రం, పాష, రవి, వినయ్, శంకర్, టీఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నిరంతర విద్యాకేంద్రాల్లో చేరి అక్షరాస్యులైన వివిధ గ్రామాలకు చెందిన 11మంది మహిళా వార్డు సభ్యులను సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వయోజన విద్య ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావ్ మాట్లాడారు.

రామగిరి : టీబీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘంన నాయకులు సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శిరసనవాడ నర్సింహ, గౌరవ అధ్యక్షుడు చిలకరాజు చెన్నయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండ విద్య : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధX గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్టూడెంట్ యూనియన్X ఆధ్వర్యంలో స్థానిక శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ట్రస్మా ఆధ్వర్యంలో స్థానిక సంఘం కార్యాలయంలో సావిత్రిభాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కేవీపీఎస్, టీమాస్, యువజన సంఘాల సమితి, ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిభాయి జయంతిని ఘనంగా నిర్వహించారు.

సకాలంలో రైతులకు రుణాలు అందించాలి

నల్లగొండ టౌన్, జనవరి3 : రబీకిగాను రైతులందరికీ సకాలంలో రుణాలు అందించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యం బ్యాంకులను కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఖరీఫ్‌లో రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు వెనుకంజలో ఉన్నందున రబీలో అలాంటి పరిస్థితులు పునరావృతం గాకుండా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు సంబంధించిన రుణాల మంజూరీలో అలసత్వం ప్రదర్శించకుండా సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో కె.సత్తెమ్మ, వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నల్లగొండ టౌన్, జనవరి 3 : చెప్పు, డప్పు కళాకారులకు రూ.2వేలు పింఛన్X అందించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తుల తులసీదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డీఆర్వో ఖీమ్యానాయక్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా ఇన్‌చార్జి మొండికత్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చెరుకు వెంకటాద్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నర్సింహ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుడతాల నాగయ్య, దుబ్బ దేవేందర్, కన్నె యాదయ్య, బొంగురాల వెంకటేశ్వర్లు, నకిరేకంటి అంజయ్య, సురేష్, చంద్రమౌళి, దైద రవి, బొజ్జ పుల్లయ్య, జొన్నపాల రమేష్, వెంకట్, ఏసు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్, దుప్పట్ల పంపిణీ



విద్యార్థులతో పసునూరు శ్రీనివాస్

నల్లగొండ విద్య, జనవరి 3 : పసునూరు జయశంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయశంకర్ కుమారుడు పసునూరు శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని రోగతే స్నేహ భవన్X విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ 6వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కూడా ఎంతో మందికి సేవ చేశామని ఆయన స్ఫూర్తితో భవిష్యత్X లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముప్పారం వెంకటేశ్వర్లు, బాబు, కూరెళ్ల విజయ్, సత్యనారాయణ, రఘువీరాచారి, నర్సింహాచారి, మురళి, వెంకటాచారి, శ్రీరాములు, చల్మయ్య చారి, అర్జునాచారి, కృష్ణాచారి పాల్గొన్నారు.

ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 3: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి కోరారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఇంచార్జి ఆర్డీవో గోపాల్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పురుషోత్తం, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.



కరెంట్ కష్టాలకు చెక్

- 24 గంటల సరఫరాపై అన్నదాతల్లో హర్షం
- రాత్రిపూట ఇబ్బందులు తొలగాయంటున్న రైతులు
- ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలంటున్న అధికారులు

వేములపల్లి, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు ఈ నెల 1 నుంచి వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ ను అందిస్తున్నారు. గతంలో వ్యవసాయ రంగాని కి కరెంటు కోత దృష్ట్యా ఉదయం 6 గంటలు, రాత్రి 3గంటల చొప్పున తొమ్మిది గం టలు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు నానా ఇబ్బందులు పడేవారు. కొంతమంది రైతులు రాత్రివేళల్లో పొలాలకు నీరు పె ట్టేందుకు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి కరెంట్‌షాక్, పాముకాటు, ప్రమాదవశాత్తు బావుల్లో పడి మృత్యువాత పడిన సంఘటన లు ఉన్నాయి. ప్రమాదాలను నివారించడంతో పాటు విద్యుత్ కష్టాలను తీర్చేందుకు 24 గం టల విద్యుత్ ను సరఫరా చేయడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో నాలుగు 33/11కేవీ సబ్‌స్టేషన్లు ఉండగా వీటి పరిధిలో 2,400 ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. వీ టిలో సమారు ఏడువేల వ్యవసా య కనెక్షన్లు ఉన్నాయి. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని గ్రామస్థాయిలో విద్యుత్ సిబ్బంది రైతులకు చెప్పడంతో పాటు మరో వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



24గంటల విద్యుత్ తో కొనసాగుతున్న బోర్లు

రైతుల కష్టాలు తీరినట్లే



గతంలో వ్యవసాయానికి విడతల వారీగా కరెంటు సరఫరా చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడంతో రైతుల కష్టాలు తీరినట్లే.

- బారి పాండు, రైతు

రాత్రిపూట కష్టాలు తొలగాయి



ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం రైతు కష్టాలను తీర్చేందుకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో రాత్రిపూట కష్టాలు తొలగిపోవడంతో ప్రమాదాలు తగ్గుతాయి. ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపును కొంతకాలం విరమించుకుంటే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

- శ్రీను, రైతు సల్కునూర్



ఇంటర్వ్యూ

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

- మిర్యాల సందీప్, పశువైద్యాధికారి

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం పశు సంవర్ధకశాఖ పరంగా ఏమైనా కార్యక్రమాలు చేపడుతున్నారా.?

పశువైద్యాధికారి: ప్రస్తుతం పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధికి నివారణకు 16వ విడత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని పశువులు ఉన్నాయి.? ఎప్పటి వరకు టీకాలు వేయనున్నారు.?

పశువైద్యాధికారి: మండలంలో మొత్తం 8వేల పశువులుండగా ఇప్పటికే 2500 పశువులకు టీకాలు వేశాం. మిగిలిన వాటికి ఈ నెల 13వరకు అన్ని గ్రామాల్లో పర్యటించి టీకాలను వేస్తాం.

ఆంధ్రజ్యోతి: గాలికుంటు వ్యాధి సోకినట్లు గుర్తించడానికి పశువుల్లో ఏ విధమైన లక్షణాలుంటాయి.?

పశువైద్యాధికారి : గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు అధిక జ్వరం, గిట్టల మధ్య పుండ్లు పడడం, మేత మేయకపోవడం, సొల్లు కారడం, కుంటడం, వంటి లక్షణాలు పశువుల్లో కనిపిస్తాయి.

● వేములపల్లి

కూరగాయల ధరలు

కిలోకు రూ.: టమాట 10, వంకాయ 20, పచ్చిమిర్చి 30, బెండ 30, దొండ 30, దోసకాయ30, బీర 50, గోకర 34,ఆలుగడ్డ20, చామగడ్డ 50,ఉల్లిగడ్డ42, కీర40, క్యారెట్60, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.480
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ - 2 కంట్రీస్
శ్రీనివాస - హలో
వెంకటేశ్వర - ఎంసీఏ

● మిర్యాలగూడ టౌన్

అభివృద్ధి నిధులు కైవసం చేసుకోవాలి: ఎమ్మెల్యే

మిర్యాలగూడ, జనవరి 3: పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు హాజరయ్యారు. పట్టణంలో నూతనంగా నిర్మించే సబ్‌స్టేషన్ కు అనుసందానంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ స్థంభాల విషయమై చైర్‌పర్సన్ నాగలక్ష్మి, విద్యుత్ ఏడీఈ ప్రసాదరావు, కమిషనర్ సత్యబాబులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2018లో పట్టణ మునిసిపాలిటీ మంచి మార్కులు సాధించి అభివృద్ధి నిధులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.



సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అనాజ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

కాల్వలో గల్లంతై మృతిచెందిన అనాజ్ కుటుబ సభ్యులను ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శించారు. ఏరియా ఆస్పత్రికి వెళ్లి మార్చురీలో డెడ్‌బాడీని పరిశీలించిన అనంతరం అనాజ్ తల్లిదండ్రులను ఓదార్చారు.

మిర్యాలగూడ, జనవరి 3: నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఎంపీ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఒగ్గు జానయ్య, ఎంపీటీసీ లలిత, జగదీష్, కుందూరు వీరకోటిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాస్కర్‌రావును ఇంచార్జి ఆర్డీవో గోపాల్‌రావు, డీఎస్పీ శ్రీనివాస్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఐ సాయిఈశ్వర్‌గౌడ్, టీఆర్ ఎస్ నాయకులు పెద్ది శ్రీనివాస్, విష్ణు, తిరంశెట్టి కోటేశ్వరరావు, చీదళ్ల శ్రీనివాస్, ఎండి. షోయబ్, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

‘మున్నూరు కాపులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి’

మిర్యాలగూడ అర్బన్, జనవరి 3: మున్నూరు కాపులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని సంఘ నియోజకవర్గ ఇంచార్జి పందిరి వేణు కోరారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి మున్నూరు కాపులకు ప్రత్యేక ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంధం రవికుమార్, కంచి సత్యనారాయణ, శ్రీనివాస్, అశోక్, శ్రీను పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పందిరి వేణు

సంక్షిప్తం

‘గుర్తింపులేని పాఠశాలలను రద్దు చేయాలి’

మిర్యాలగూడ రూరల్, జనవరి 3: ప్రభుత్వ గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలను వెంటనే రద్దు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. రవినాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వాటర్‌ట్యాంకుతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా వ్యాపారాన్ని అరికట్టే విధంగా, అందరికీ అందుబాటులో ఉండేలా విద్యావిధానాలు రూపొందించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలోఎర్రబెల్లి నాగేశ్వరరావు, బాబునాయక్, రమేష్, సురేష్ తదితరులున్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక



వేములపల్లి, జనవరి 3: ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడిగా మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన శివ, కార్యదర్శిగా మొల్కపట్నం గ్రామానికి చెందిన క్రాంతిరణదేవ్‌లు బుధవారంలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆరో ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ అధ్యక్షతన తమ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాసంస్థల్లో దళిత విద్యార్థులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దామరచర్ల, జనవరి 3: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ను అందించినందుకుగాను బుధవారం మండల టీఆర్ఎస్ నాయకులు సూర్యాపేటలో విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు బాలాజినాయక్, చల్లా అంజిరెడ్డి, రవీందర్‌నాయక్, కొర్ర శ్రీను తదితరులు ఉన్నారు.

నేరాలు

విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ మృతి

మఠంపల్లిరూరల్, జనవరి3: విద్యుధాఘాతంతో టిప్పర్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా బుధవారం స్థానిక నాగార్జున సిమెంట్స్ సమీపంలో జరగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మట్టపల్లి గ్రామానికి చెందిన మురుగుపుడి సాగర్ (28) సిమెంట్స్ పరిశ్రమల్లో ప్రైవేటుగా టిప్పర్ వాహనానికి డ్రైవర్ పనిచేస్తున్నాడు. బుధవారం టిప్పర్ లిఫ్టులో మరమ్మతుల కోసం లిఫ్టు పైకి లేపి రిపేరు చేస్తుండగా లిఫ్టుకు హెచ్‌టి విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతం జరిగి అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కుమార్తె ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జానయ్య తెలిపారు.



మల్లి మృతదేహం

పాముకాటుతో మహిళ మృతి

తిరుమలగిరి, జనవరి 3: పాముకా టుతో మహిళ మృతి చెందింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జలాల్ పురం మదిరె రాఘవాపురం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన వివాహిత మల్లి (45)తన పొలంలో కంది చేను కోస్తుండగా పాము కాటు వేసింది. గమనించిన తోటి కూలిలు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కు మార్తెలు, కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడి మృతి

చండూరు, జనవరి3: మూడు రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి గాయపడిన గీత కార్మికుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని తాస్కానిగూడెంలో జరిగింది. వివరాల ప్రకారం..తాస్కానిగూడెం గ్రామానికి చెందిన కొంపెల్లి అంజయ్య(50) మూడు రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారీ పడ్డాడు. వెంటనే అతడిని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌కు తీసుకవెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్థులు కోరారు.

పోస్టల్ డిపాజిట్లు స్వాహా

- రూ.70లక్షలకు కుచ్చుటోపీ పెట్టిన ఏజెంట్
- లబోదిబోమంటున్న డిపాజిటర్లు

డిండి, జనవరి 3: ప్రజల నుంచి సేకరించిన పోస్టల్ రికరింగ్ డిపాజిట్లు రూ.70 లక్షలను ఓ ఏజెంటు స్వాహా చేయడంతో డిపాజిటర్లు లబోదిబోమంటున్నారు. నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ఉప తపాల కార్యాలయం పరిధిలో ఈ ఘటన బుధవారం వెలుగు చూసింది. డిపాజిటర్లు తెలిపిన వివరాల ప్రకారం... తపాలశాఖలో నెలసరి పొదుపు పథకాలు లాభసాటిగా ఉండడం, ఐదారేళ్ల కాల వ్యవధిలో నెలనెలా పొదుపు చేసిన డబ్బు మెచ్యురిటీ పెద్ద మొత్తంలో వస్తుందని డిండికి చెందిన ఏజెంట్ జూలూరి నరేందర్ పలువురికి ఆశచూపాడు. వారి నుంచి సేకరించిన డబ్బును కొన్ని నెలలు తపాలశాఖలో జమచేశాడు. ఆ తరువాత నెలసరి వసూలు చేసిన నగదును సొంత అవసరాలకు వాడుతూ వచ్చాడు. పాస్ బుకుల్లో వివరాలు నమోదు చేసి పోస్టల్ అధికారుల ప్రమేయం లేకుండానే కార్యాలయ ముద్రలు వేసి ఆ పాస్‌బుక్‌లను తన వద్దే ఉంచుకున్నాడు. ఎవరైన పాస్‌బుక్ కోసం ఒత్తిడి చేస్తే వాటిని ఇచ్చి, నేరుగా తపాల కార్యాలయంలో నగదు చెల్లిస్తే తన కమీషన్ రాదని పొదుపుదారులను నమ్మించి తానే నగదు వసూలు చేస్తూ వచ్చాడు. 15 ఏళ్లుగా అతడు ఏజెంట్‌గా పని చేస్తుండడంతో ఎవరికీ అనుమానంరాలేదు.

వెలుగులోకి వచ్చింది ఇలా..

నెలసరి రికరింగ్ డిపాజిట్లు ఏజెంట్ ద్వారా చేసిన ఓ ఖాతాదారుడు మెచ్యూరిటీ పిరియడ్ పూర్తికావడంతో మండల కేంద్రంలోని ఉప తపాల కార్యాలయానికి వెళ్లాడు. తాను ఐదేళ్లుగా పొదుపు చేస్తు వచ్చిన డబ్బు మెచ్చురిటీ అయినందున తనకు ఇవ్వాల్సిందిగా ఉప తపాల కార్యాలయ అధికారిణీ కోరాడు. తాను పొదుపు చేసిన డబ్బు రెండున్నర లక్షలుకాగా తపాలశాఖ ఆన్ లైన్ ఖాతాలో మాత్రం కేవలం రూ. 40 వేలు మాత్రమే జమ అయినట్లు అధికారి డిపాజిట్ దారుడుకు వివరించాడు. ఒక్కసారిగా ఆయన నిర్ఘాంతపోయాడు. దీంతో ఏజెంట్ నగదు స్వాహాపర్వం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం ఆనోట, ఈనోటపడి పొదుపు చేసిన ఖాతాదారులకు చేరింది. తపాల కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఏజెంట్ తన వద్ద ఉన్న దమ్మి ఖాతా బుక్‌లను కొందమంది డిపాజిట్ దారుల వద్ద ఉన్న ఖాతా బుక్‌లను సేకరిం చి తెలివిగా వాస్తవంగా పోస్టల్ ఆన్ లైన్ లో చూపిన నగదు వివ రాల నం మరో కొత్త ఖాతా బుక్‌లో పొందుపరిచి ఇచ్చాడు. అత్యధికంగా ఏజెంట్ సామాజిక వర్గానికి చెందినవారే ఉండడంతో విషయాన్ని గోప్యంగా ఉంచే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఐదేళ్లుగా జమ చేసిన డబ్బు మెచ్చురిటీ కావడంతో అది లక్షలలో ఉంటుందని డిపాజిట్ దారులు చెబుతున్నారు. విషయం వెలుగుచూడటంతో పలువురు ఖాతాదారులు కార్యాలయానికి వెళ్లి చూడగా పాస్‌బుక్‌లో ఉన్న మొత్తానికి, ఆన్‌లైన్‌లో ఉన్న మొత్తానికి తేడా ఉండటంతో సబ్‌పోస్ట్ మాస్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బాధితులను సేకరించిన మొత్తం రూ.70 లక్షల వరకు సదరు ఏజెంట్ స్వాహా చేసినట్టు సమాచారం.



డిండి తపాల కార్యాలయం(ఇన్ సెట్‌లో ఏజెంట్ జారీ చేసిన పాస్‌బుక్)

ఖాతాబుక్ వివరాలకు, ఆన్ లైన్ వివరాలకు పొంతనలేదు..



డి పా జి ట్ దా ర ు ల ఖాతాబుక్‌లో పొందుపరిచిన నగదు వివరాలకు, కార్యాలయం ఆన్ లైన్ వివరాలకు పొంతనలేదు. కొందరు డిపాజిట్‌దారులు కార్యాలయంలోకి వచ్చి వివరాలు సరిచూసుకోవడంతో అవి సరిగాలేవు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఏజెంట్ తన లైసెన్స్‌ను సంవత్సర కాలంగా రెన్యువల్ చేయించ లేదు.

నర్సింహ, సబ్‌పోస్ట్ మాస్టర్, డిండి

గ్రామీణ బ్యాంకు కుంభకోణంలో ఫీల్డ్ ఆఫీసర్ అరెస్టు

- రూ. 25లక్షల విలువైన ఆస్తులు సీజ్
- సహకరించిన ముగ్గురి మహిళల రిమాండ్

మిర్యాలగూడ, జనవరి 3: సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాంకు అధికారుల ఐడీలను ఉపయోగించి కోట్ల రూపాయలను కాజేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. బుధవారం డీఎస్పీ పి. శ్రీనివాస్ మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఏపీజీవీబీ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న తాళ్ల సంతోష్‌కుమార్ 2016 అక్టోబర్ నుంచి 2017 అక్టోబర్ మధ్య కాలంలో అచేతనంగా ఉన్న 60 సమభావన సంఘాలను యాక్టివేట్ చేశాడు. పురపాలక సంఘంలోని మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ కందిబండ రేవతి, రిసోర్స్ పర్సన్ ఆకారపు జానకి, సమభావన సంఘం లీడర్ బత్తిని సోమిదేవిల సహకారంతో ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంకు సొమ్ము కాజేసేందుకు పథకం రూపొందించాడు. సంతోష్ ఫీల్డ్ ఆఫీసర్ కావడంతో బ్యాంకులోని ఇతర సిబ్బంది ఇతర పత్రాలను ఏవీ పరిశీలించక ముందే వారి సంతకాలను పెట్టించుకొని రూ. 2,86,85,661లను దశలవారీగా కాజేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ చిత్రంలో నిందితులు

సమభావన సంఘాల సహకారంతో..

ఈ డబ్బును మెప్మా ఉద్యోగులు, సమభావన సంఘాల లీడర్ల సహకారంతో పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాలనుంచి డబ్బు డ్రా చేశారు. ఆ డబ్బును రేవతికి రూ. 40లక్షలు, జానకికి రూ. 28లక్షలు, సోమిదేవికి రూ. 3.30లక్షల చొప్పున ఫీల్డ్ ఆఫీసర్ ముట్టజెప్పాడు. కాగా జానకి, రేవతిలు ఇదే డబ్బుతో కొనుగోలు చేసిన ప్లాట్ల డాక్యుమెంట్లను, సంతోష్‌కుమార్ ఎకౌంట్లో ఉన్న రూ. 5లక్షల నగదును సీజ్ చేశామని పేర్కొన్నారు. సంతోష్‌కుమార్ బ్యాంకులో కాజేసిన డబ్బును విజయవాడలోని దుర్గ అనే మహిళకు ఇచ్చి రైస్ పుల్లింగ్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్లు నిర్ధారించామన్నారు. కోటి రూపాయలు పెట్టి రైస్ పుల్లింగ్ అదృష్ట చక్రాన్ని పొందితే రూ. 10కోట్లు వస్తాయని ఆశపడిన సంతోష్‌కుమార్ ఖమ్మంలోని తన బంధువు వరప్రసాద్ ద్వారా వైజాగ్‌కు చెందిన వాసు, చిరంజీవి అనే రైస్ పుల్లింగ్ వ్యాపారులను పరిచయం చేసుకున్నాడు. వ్యాపార లావాదేవీల్లో భాగంగా తాను బ్యాంకు నుంచి కాజేసిన డబ్బును పెట్టుబడిగా పెట్టినట్లు తమ విచారణలో తెలిందన్నారు. ప్రాథమిక విచారణ మాత్రమే పూర్తయిందని ప్రస్తుతానికి ఏ-1తో పాటు మరో ముగ్గురు ప్రధాన నిందితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని వైట్ కాలర్ నేరంగా పరిగణించి ఈ కేసును ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ త్వరలోనే అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. బ్యాంకు ఇన్ చార్జి మేనేజర్ లావూడ్యా నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 13నుంచి ఎస్పీ డివి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో తన నేతృత్వంలో విచారణ చేసి బ్యాంకులో రికార్డులు పరిశీలించి డబ్బు అక్రమంగా డ్రా చేసినట్లు గుర్తించి నిందితుల కోసం గాలించామన్నారు. పది రోజులుగా గాలించి బుధవారం ఉదయం పట్టణంలోని షాబునగర్‌లో నిందితులు నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సమావేశంలో వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది మట్టయ్య, నాగరాజు తదితరులున్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

మిర్యాలగూడ రూరల్, చందంపేట జనవరి 3: తల్లిదండ్రుల కలను సాకారం చేయలేకపోయానని.. చదివిన చదువు కుటుంబానికి ఆసరా కల్పించలేదని మనస్తాపం చెందిన యువకుడు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం మండలంలోని వాటర్‌ట్యాంకుతండా వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా చందంపేట మండల కేంద్రానికి చెందిన ఎలిజర్ల యాదయ్య, యాదమ్మ దంపతుల పెద్ద కుమారుడు సురేష్ (26) సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, నెల రోజుల క్రితమే మిర్యాలగూడలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో సరైన ఉద్యోగంలేక తీవ్ర ఆలోచనలకు లోనైన సురేష్ ఇంటినుంచి మంగళవారం వెళ్లాడు. బుధవారం రైల్వేట్రాక్‌పై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రైల్వేపోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సురేష్ మృతిపై అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. సురేష్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సురేష్ అవివాహితుడు. ఇంజనీరింగ్ చదివి ఉన్నత స్థాయికి ఎదుగుతాడనుకున్న తల్లిదండ్రులకు సురేష్ ఆకస్మిక మృతితో వారి ఆశలు అడియాశలయ్యాయి. సురేష్ మృతి సమాచారం అందుకున్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మృతిపై సంతాపం తెలిపి బుధవారం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, అనంతగిరి, సాధిక్, రవి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.



సురేష్ మృతదేహం వద్ద సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే రవీంద్ర(ఇన్ సెట్‌లో సురేష్ ఫైల్)

కమీషన్ పెంపునకు ఓకే..!

- జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం చెల్లింపులకు సానుకూలం
- ఈ-పోస్ విధానంతో మిగులు..
- ప్రభుత్వానికి భారం కాని కమీషన్
- నెరవేరనున్న రేషన్ డీలర్ల డిమాండ్

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

ప్రజాపంపిణీ వ్యవస్థలో సరుకుల పంపిణీలో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేసిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సరుకులు పంపిణీ చేసే డీలర్లకు కమీషన్ పెంపుపై దృష్టిసారించింది. ప్రస్తుతం నామమాత్రంగా చెల్లిస్తున్న డీలర్ల కమీషన్ ను జాతీయ ఆహారభద్రతా చట్టంలో నిర్దేశాల మేరకు పెంచాలని యోచిస్తున్నట్టుగా తెలుస్తోంది. జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకుల పంపిణీకి ఈ-పోస్(ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) విధానం అమలు చేస్తున్నందున రేషన్ డీలర్లకు చౌకధరల దుకాణాల నిర్వహణ గిట్టుబాటుకాని పరిస్థితుల్లో కమీషన్ పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం. దీంతో కమీషన్ పెంపు కోసం ఆందోళనలు చేస్తున్న డీలర్ల డిమాండ్ నేరవేరనుంది.



భువనగిరిలో ధర్నా చేస్తున్న రేషన్ డీలర్లు(ఫైల్)

20పైసల నుంచి 70కి పెంపు..

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా పంచదార, జాతీయ ఆహార భద్రత పథకం కింద రూ.1కి కిలో బియ్యం అందిస్తోంది. ఈ బియ్యం పంపిణీకి ప్రస్తుతం డీలర్లకు కిలోకు 20పైసలు మాత్రమే చెల్లిస్తోంది. గతంలో రేషన్ బియ్యం, కిరోసిన్ , పంచదారవంటి వస్తువుల పంపిణీ విధానంలో లొసుగుల కారణంగా ప్రభుత్వం చెల్లిస్తున్న కమీషన్ గిట్టుబాటు కాకున్నా రేషన్ దుకాణాలను నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ రేషన్ సరుకుల పంపిణీలో అనేక సంస్కరణలు చేపట్టింది. ముఖ్యంగా రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంది. బోగస్ కార్డులను ఏరివేసి అసలైన లబ్ధిదారులకే సరుకులు అందేలా ఈ-పోస్ విధానం అమలులోకి తీసుకొచ్చింది. దీంతో రేషన్ దుకాణం నిర్వహణ గిట్టుబాటుకాక డీలర్లు దసరా పండుగ సీజన్ లో నిత్యావసర సరుకులు తీసుకుపోకుండా ఆందోళన భాట పట్టారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం బియ్యానికి కిలోకు 70పైసల కమీషన్ చెల్లించాలని, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు ఉపక్రమించగా ప్రభుత్వం డీలర్లపై వ్యూహాత్మకంగా ఒత్తిడితెచ్చింది. డీడీలు చెల్లించపోతే వారి స్థానంలో కొత్త డీలర్లను నియమిస్తామని హెచ్చరికలు జారీ చేసింది. కమీషన్ పెంచుతామని హామీ ఇవ్వడంతో డీలర్లు ఆందోళన విరమించారు. హామీలో భాగంగా కమీషన్ పెంచాలని యోచిస్తున్నట్టుగా తెలుస్తోంది.

2,071 మంది డీలర్లకు ప్రయోజనం..

కమీషన్ పెంచితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,071మంది రేషన్ డీలర్లకు ప్రయోజనం చేకూరనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9,60,491 ఆహార భద్రతా, అంత్యోదయ లబ్ధిదారులకు రేషన్ దుకాణాల ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్నారు. వీరిలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 461 మంది డీలర్లుండగా 2,04,398 ఆహార భద్రతా, అంత్యోదయ కార్డులున్నాయి. వీటి ద్వారా 6లక్షల42వేల439 యూనిట్లకు గాను 41,032,79 క్వింటాళ్ల బియ్యం పంపిణీ జరుగుతోంది.

ప్రజాపంపిణీ వ్యవస్థ వివరాలు...

జిల్లా	డీలర్లు	రేషన్‌కార్డులు
నల్లగొండ	1,000	4,49,043
సూర్యాపేట	610	3,07,050
యాదాద్రి	461	2,04,398
మొత్తం	2071	9,60,491

ప్రభుత్వానికి భారం కాని కమీషన్ ..

రేషన్ డీలర్లకు కమీషన్ పెంపు ప్రభుత్వానికి ఏమాత్రం భారంకాదని అధికార వర్గాలు అంటున్నాయి. ఈ-పోస్ విధానం అమలుతో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వానికి పెద్దఎత్తున నిధులు మిగులుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ-పోస్ విధానంతో దాదాపు రూ.825కోట్లు ఆదా అవుతున్నట్లు అంచనా. అయితే ప్రభుత్వం ప్రస్తుతం డీలర్లకు జాతీయ ఆహార భద్రతా పథకంలో సూచించినట్లుగా కిలోకు 70పైసల చొప్పున చెల్లించినా.. అది మొత్తం నెలకు రూ.105 కోట్లు మాత్రమే. రేషన్ డీలర్లకు చెల్లించే ఈ కమీషన్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలి. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా పథకంలో యూనిట్‌కు 5కిలోల చొప్పున పంపిణీచేసే బియ్యానికి రూ.45 కోట్ల వాటా చెల్లిస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం యూనిట్‌కు 6 కిలోల సబ్సిడీ బియ్యం పంపిణీచేస్తున్నందుకు నెలకు రూ.60కోట్లు భరించాల్సి ఉంటుంది. దీంతో త్వరలోనే కమీషన్ పెంపు నిర్ణయం జరిగి అమలులోకి వస్తుందని భావిస్తున్నారు.

ఈ-పోస్ యంత్రాలు వచ్చేశాయ్...

- ఫిబ్రవరి నుంచి ఈ- పాస్ విధానం
- మూడుదశల్లో రేషన్ డీలర్లకు శిక్షణ



యంత్రాలను అందజేస్తున్న అధికారులు

(మిర్యాలగూడ అర్బన్)

ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు చోటు చేసుకోకుండా పౌరసరఫరాలశాఖ ఫిబ్రవరి నుంచి ఈ-పోస్‌యంత్రాలను ఉపయోగంలోకి తెస్తోంది. యంత్రాలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయి. ఈ-పోస్ విధానంపై డీలర్లకు శిక్షణ ఇచ్చేందుకు అధికారులు డివిజన్‌స్థాలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నల్లగొండ, మిర్యాలగూడ డివిజన్లలో శిక్షణ పూర్తికాగా, ఈనెల 4న దేవరకొండ డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్లకు శిక్షణపూర్తిచేస్తారు.

వేలిముద్ర వేయాల్సిందే...

ఆహారభద్రతకార్డులు కలిగి ఉన్న కుటుంబాల్లోని లబ్ధిదారుల ఆధార్‌నెంబర్లను ఇప్పటికే రేషన్‌డీలర్లు సేకరించి డాటా ఎంట్రీని పూర్తిచేశారు. లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసి ఈ-పోస్ యంత్రాలకు అనుసంధానం చేశారు. ఈ-పోస్ యంత్రాలను వచ్చేనెల నుంచి వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సివిల్‌సప్లయ్ అధికారులు పేర్కొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ పరిధిలో 990మంది రేషన్‌డీలర్లకు పీవోఎస్ యంత్రాలను అందజేశారు. వచ్చేనెల నుంచి రేషన్ దుకాణాల నుంచి సరుకులు తెచ్చుకోవాలంటే ఆహారభద్రతకార్డులోని సభ్యుల్లో ఒకరు ఖచ్చితంగా దుకాణం వద్దకెళ్లి ఆధార్‌కార్డు ఇచ్చి వేలిముద్ర వేయాలి. వేలిముద్ర వేసిన వెంటనే కార్డు వివరాలు, సభ్యులసంఖ్య, రేషన్‌కోటా వివరాలతో రశీదు బయటకు వస్తుంది. నగదుతోపాటు డెబిట్, క్రెడిట్ కార్డులను వినియోగించుకునేలా పీవోఎస్ యంత్రాల్లో ప్రత్యేక యాప్‌ను నిక్షిప్తం చేశారు.

28శాతం అక్రమ కార్డులే..

రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్న బియ్యాన్ని ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో కిలో రూ.27లకు కొనుగోలు చేస్తోంది. ప్రతినెలా నల్లగొండ జిల్లాలో బియ్యం కోటాను పూరించేందుకు రూ.23.34కోట్లను పౌరసరఫరాలశాఖ ఖర్చుచేసి లబ్ధిదారులకు రూ.1కి కిలో బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో అమలవుతున్న ఆహారభద్రత పథకాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. తెల్ల రేషన్‌కార్డు ఉంటే ప్రభుత్వ సంక్షేమపథకాలకు అర్హత పొందవచ్చన్న భావనతో గతంలో చాలా కుటుంబాలు ఆహార భద్రతకార్డులను తీసుకున్నాయి. జిల్లాలో 28శాతం కుటుంబాలు ఈ తరహాలో కార్డులు పొందినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. ఇలాంటి కార్డులపై వచ్చే సరుకుల కోటాను పక్కదారి పట్టిస్తున్నట్లు గుర్తించారు. రేషన్ సరుకులు తీసుకెళ్లని లబ్ధిదారుల కార్డులను కొందరు వ్యాపారులు తమ వద్ద పెట్టుకొని నెలవారీ కోటాను తీసుకుంటూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లుగా అధికారులు పసిగట్టారు. రేషన్ బియ్యందందా అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ-పోస్ విధానంతో బినామీల ప్రమేయం, సరుకుల అక్రమ వినియోగాన్ని అడ్డుకోవచ్చని పౌరసరఫరాలశాఖ భావిస్తోంది.

ఈ-పోస్ విధానంపై శిక్షణ

ఈ-పోస్‌ని అమల్లోకి తెచ్చేందుకు కసరత్తులు ప్రారంభించాం. రేషన్‌డీలర్లకు శిక్షణ ఇచ్చేందుకు టెక్నిషియన్లను అందు బాటులో ఉంచాం. లబ్ధిదారుల వేలిముద్రలు, ఐరిష్ సేకరించేందుకు డీలర్ల వద్ద పరికరాలు అందుబాటులో ఉంచుతాం. ప్రతినెలా 15శాతం సరుకులు మిగిలే అవకాశముంది.

ఉదయ్‌కుమార్, డీసీఎస్‌వో, నల్లగొండ

జిల్లాలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలవదు

- 24గంటల కరెంట్ ఇస్తే ఏడుపెందుకో..
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ శాశ్వత సమాధి
- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, జనవరి 3: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సూర్యాపేట జిల్లాలో ఒక్క సీటు కూడా రాదని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సాగుకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తే కాంగ్రెస్‌కు ఏడుపెందుకని ప్రశ్నించారు. అవకాశం వచ్చింది కాబట్టి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. చెప్పిన దాని కన్నా ఎక్కువగానే అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టామన్నారు. 24గంటల విద్యుత్‌పై కాంగ్రెస్ నాయకులను చూసి టెర్రరిస్టులు కూడా సిగ్గు పడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యుత్‌పై ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు జేఏసీ నాయకుల విమర్శలు సరికావన్నారు. నిర్లజ్జ, నిస్సిగ్గుగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 24గంటల విద్యుత్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. నల్లగొండ జిల్లాలో కనీసం ఒకసారి కాంగ్రెస్‌పార్టీ సమావేశం పెట్టలేని వ్యక్తి ఏవిధంగా అధికారంలోకి తెస్తారని ప్రశ్నించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తరకుమార ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు.సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, పబ్లిక్‌క్లబ్ సెక్రటరీ గన్నారెడ్డి, లింగయ్యయాదవ్ పాల్గొన్నారు.

ఇన్ఫర్మేషన్ పాయింట్

'ఈ-పోస్ అమలుకు ఏర్పాట్లు పూర్తి'



పీవోఎస్ యంత్రాల పంపిణీ

మిర్యాలగూడ, జనవరి 3: రేషన్ సరుకుల పంపిణీలో అవినీతి అక్రమాలను నియంత్రించేందుకు ఈ-పాస్ విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎస్.ఉదయ్‌కుమార్ తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో పీవోఎస్ యంత్రాల ఉపయోగంపై రేషన్ డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు నేరుగా రేషన్ దుకాణాలకు వచ్చి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లను ఎంటర్ చేసి వేలిముద్ర వేసి సరుకులు తీసుకెళ్లేలా నూతన విధానాన్ని అమలులోకి తెస్తున్నామన్నారు. పీవోఎస్ యంత్రాల వినియోగంపై రేషన్ డీలర్లు అవగాహన పెంచుకొని సరుకుల పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అనంతరం డీలర్లకు పీవోఎస్ యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పౌర సరఫరా శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ఆర్డీవో గోపాల్‌రావు, ఏఎస్‌వో మహమ్మద్ అలీ, డీటీసీరఘు, శరత్ చంద్ర, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



రికార్డులు పరిశీలిస్తున్న జడ్పీసీఈవో

మాడ్గులపల్లి, జనవరి 3: కాంట్రాక్ట్, అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణ పనులను పకడ్బందీగా చేపట్టాలని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తప్పవని జడ్పీ సీఈవో హనుమానాయక్ హెచ్చరించారు. సుమారు రూ.20లక్షలతో నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి విడుదలయ్యే ప్రతి పైసా వృథా కాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం కేశవపురం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఆయనవెంట సర్పంచ్ పుల్లెంల సైదులు, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, ఏఈ నరేష్, ధర్మాపురం సర్పంచ్ సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

సమాచారం



● **యాదాద్రి**

ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1.00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5.00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి : **7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● **సాగర్**

నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 540.50 (అడుగులు) (189.37 టీఎంసీలు)


నీటి విడుదల

ఎడమ కాల్వ : 7089 క్యూసెక్కులు
కుడి కాల్వ : 9072 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం: నిల్
ఎస్‌ఎల్‌బీసీ : 2200 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్ : 3358 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 21876 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 2474 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం: 869.70అడుగులు




● **మూసీ**

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 645 అడుగులు
ఇన్‌ఫ్లో : 20 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 635 క్యూసెక్కులు



● **పులిచింతల**

పూర్తిస్థాయి నిల్వ: 45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.44 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 309 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 2323 క్యూసెక్కులు



● **శాలిగౌరారం**

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా, 18 అడుగులుగా నమోదైంది.

పరిహారం.. పరిహాసం



మోత్కూరులో బునాదిగాని(ధర్మారం) కాల్వ

» **మూసీ కాల్వల నిర్వాసితులకు అందని పరిహారం**

» **పుష్కర కాలంగా ఎదురుచూపులు**

(మోత్కూరు)

సాగునీటి ప్రాజెక్టు, కాల్వల నిర్మాణం వేలాది మంది రైతులకు సంతోషం కలిగించినా.. వందల మంది రైతుల బతుకులు మాత్రం ఆగమవుతున్నాయి. అయినా బహుళ ప్రయోజనాల కోసం నిర్మాణం తప్పదనుకున్నప్పుడు వాటి నిర్మాణాలకు భూమి కోల్పోయిన రైతులకు, ప్రజలకు పునరావాసం కల్పించి తగిన పరిహారం చెల్లించి, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. చట్టం కూడా అదే చెబుతుంది. కాగా నష్టపరిహారం చెల్లింపునకు ప్రభుత్వం ఆలస్యంగానైనా నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వ అధికారులు అవసరమైన కసరత్తు పూర్తి చేసి పరిహారం వెంటనే చెల్లించలేకపోయారు. దీంతో నిర్వాసితులు తీవ్రంగా నష్టపోయి, ఆగ్రహావేశాలకు లోనై పనులను అడ్డుకోవడం, ఆందోళనలు చేయడం జరుగుతుంది. ఈ పరిస్థితే ఇప్పుడు బునాదిగాని(ధర్మారం), పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాల్వల నిర్వాసితుల్లో ఏర్పడింది. పుష్కర కాలం గడిచినా బునాదిగాని కాల్వ నిర్వాసితులకు పరిహారం అందకపోవడంతో రైతులు అక్కడక్కడ కాల్వ పనులను అడ్డుకుంటున్నారు.

13 మండలాల్లో 1205 ఎకరాల భూమి

యాదాద్రిభువనగిరి జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా లేదు. గతంలో పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలు ఉండగా 2005లో బునాదిగాని కాల్వ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కాల్వలకు జిల్లాలోని 13 మండలాల్లో రైతులు 1205 ఎకరాల భూమి కోల్పోయారు. బునాదిగాని కాల్వ వెడల్పు పెంచడంతో ఈ విస్తీర్ణం మరింత పెరగవచ్చంటున్నారు. భూమి కోల్పోయిన రైతులకు 12 ఏళ్ల గడిచినా ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. దీంతో ఆగ్రహం చెందిన రైతులు పరిహారం చెల్లించనిదే పనులు జరగనివ్వమంటూ అక్కడక్కడ కాల్వ పనులను అడ్డుకుంటున్నారు.

కాల్వలకు రూ.300 కోట్లు మంజూరు

2005లో అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బునాదిగాని కాల్వ నిర్మాణానికి సుమారు రూ.14.53 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్, అధికారుల అలసత్వంతో కాల్వ పనులు సకాలంలో పూర్తికాలేదు. ఆ తర్వాత రేట్లు పెరిగాయని, గిట్టుబాటు కావడం లేదని పనులు నిలిపివేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు జిల్లాలో సాగునీటి వనరుల దుస్థితిని సీఎం కేసీఆర్ దృష్టికి పదేపదే తీసుకెళ్లడంతో 2016లో వంతంగి వద్ద హరితహారం ప్రారంభించిన సందర్భంగా జిల్లాలో పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాల్వలకు రూ.300 కోట్లు మంజూరు చేశారు.

అధికారుల నిర్లక్ష్యంతో అందని పరిహారం

బునాదిగాని కాల్వకు ఏడు మండలాల్లో రైతులు 560 ఎకరాలు, ధర్మారెడ్డిపల్లి కాల్వకు 4 మండలాల్లో రైతులు 234 ఎకరాలు, పిల్లాయపల్లి కాల్వకు 5 మండలాల్లో రైతులు 411 ఎకరాల భూమి కోల్పోయారు. ఈ కాల్వల రైతులు భూములు కోల్పోయి పుష్కర కాలం అవుతున్నా నేటికీ రైతులకు పరిహారం అందలేదు. రెవెన్యూ అధికారులు రైతులు కోల్పోయిన ఆ భూమి సర్వే జరిపి విస్తీర్ణాన్ని నిర్ణయించి, ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ విలువననుసరించి 120 జీవో ప్రకారం రిజిస్ట్రేషన్ విలువకు మూడు రెట్ల చొప్పున నష్టపరిహారాన్ని ఖరారు చేశారు.

పరిహారం కోసం రూ.35 కోట్లు కేటాయింపు

ఈ మూడు కాల్వల కోసం భూమి కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించేందుకు గత బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. అయినా నీటి పారుదల, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, సమన్వయలోపం కారణంగా రైతులకు పరిహారం అందడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పుష్కరకాలం గడిచినా... ప్రభుత్వం నిర్ణయించిన మేరకే పరిహారం తీసుకోవడానికి తాము అంగీకరించినా పరిహారం చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడక్కడ రైతులు కాల్వ పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు, ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు వారిని సముదాయించి పనులు కొనసాగిస్తున్నారు. ఇటీవల మోత్కూరులో రైతులు కాల్వ పనులను అడ్డుకోగా నీటి పారుదలశాఖ ఏఈ చెన్నకేశవరెడ్డి, టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ మందుల సామేల్ వేర్వేరుగా వారిని సముదాయించి పనులు కొనసాగిస్తున్నారు.

పరిహారం పెంచాలి...

120 జీవో ప్రకారం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువకు మూడు రెట్లు ఎక్కువ ఇచ్చినా ఇప్పుడు బహిరంగ మార్కెట్లో ఉన్న భూమి ధరలో మూడో వంతు కూడా రావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదీగాక కాల్వకు తాము భూమి వదిలి 12 సంవత్సరాలు అవుతోందని, దాన్ని తాము సాగు చేసుకుంటే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని తాము పంటలపైనే సంపాదించుకునేవారమంటున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇంతకాలం సాగు చేయక ఆదాయం కోల్పోవడాన్ని, ఇప్పుడు బహిరంగ మార్కెట్లో భూముల ధరలను దృష్టిలో పెట్టుకుని పరిహారం పెంచాలని రైతులు కోరుతున్నారు.

పిల్లాయిపల్లి కాల్వ...

పిల్లాయిపల్లికాల్వ ఆధునికీకరణ, పొడిగింపునకు ప్రభుత్వం రూ.133.35 కోట్లు మంజూరు చేసింది. ఈ కాల్వ నిర్మాణం పూర్తయితే భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల, మనుగోడ మండలాల్లో 80 చెరువులు, కుంటలు నిండి 5,880 ఎకరాలకు నీరు అందుతుందని అంచనా.

ధర్మారెడ్డిపల్లి కాల్వ...

ధర్మారెడ్డిపల్లి కాల్వ ఆధునికీకరణ, పొడిగింపునకు ప్రభుత్వం రూ.65.90 కోట్లు మంజూరు చేసింది. వలిగొండ, రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లో 53 కిలోమీటర్లు కాల్వ నీరు ప్రవహించడం ద్వారా 48 చెరువులు, కుంటలు నింపితే 17,800 ఎకరాలకు నీరు అందుతుందని అంచనా.

బునాదిగాని కాల్వ...

బునాదిగాని కాల్వ బీబీనగర్ మండలం మక్తానంతారం నుంచి ప్రారంభమై మోత్కూరు మండలం ధర్మారం చెరువు వరకు వెళ్తుంది. అందుకే దీనికి అప్పటి రామన్నపేట ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి ధర్మారం కాల్వ అని నామకరణం చేసి అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజుతో ధర్మారం వద్ద శిలాఫలకం వేయించారు. గతంలో ఈ కాల్వ వెడల్పు తక్కువగా ప్రతిపాదించడంతో కాల్వ వెడల్పుతోపాటు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో రూ.85.60 కోట్లు మంజూరు చేసింది. ఈ కాల్వ పొడవు 98 కిలోమీటర్లు కాగా.. 0-81 కిలోమీటర్ల 3.6 మీటర్ల వెడల్పు, 81-90 కిలోమీటర్ల వరకు 2.8 మీటర్ల వెడల్పు, 90 నుంచి 98 కిలోమీటర్ల వరకు 2.5 మీటర్ల వెడల్పుతో కాల్వ తవ్వుతారు. 150కి పైగా కల్వర్టులు నిర్మిస్తారు. ఈ కాల్వతో బీబీనగర్, భువనగిరి, వలిగొండ, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో పలు గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ కాల్వతో 25,578 ఎకరాలకు సాగునీరు అందుతుందని అంచనా.



బునాదిగాని కాల్వను పరిశీలిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ సామేల్ (ఫైల్)

12 సంవత్సరాలైనా...



బునాదిగాని కాల్వకు నా రెండెకరాల భూమి పోయింది. భూమి తీసుకుని సుమారు 12 సంవత్సరాలైనా నేటికీ పరిహారం అందలేదు. ఎకరం ధర సుమారు రూ.15 లక్షలు పలుకుతుండగా ప్రభుత్వం రూ.5 లక్షలే ఇస్తామంటోంది. అది కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా...

- బద్దం నాగార్జునరెడ్డి, ఆరెగూడెం

ఉన్న భూమి పాయే...



నేను ఎస్సీ రైతును. నాకు ఉన్నదే ఎకరన్నర భూమి. అందులోంచి 32 గుంటల భూమి ధర్మారం కాల్వకు పోయింది. 12 సంవత్సరాలుగా ఆ భూమిపై వచ్చే ఆదాయాన్ని కోల్పోయాను. నేటికీ పరిహారం అందలేదు. ఇన్నేళ్ల నేను నా భూమిలో పంట వేసుకున్నా పరిహారంలో సగానికి పైగా సంపాదించేవాడిని.

- కందుకూరి నర్సయ్య, ఇందిరానగర్, మోత్కూరు

పరిహారం పెంచాలి



బునాదిగాని కాల్వకు సర్వే నెం.66, 76లో 3 ఎకరాల 4 గుంటల భూమి పోయింది. ఎకరా భూమి రూ.10 నుంచి 15 లక్షలు అమ్ముతుండగా ప్రభుత్వం ఇస్తామన్న రూ.3 లక్షల పరిహారం కూడా ఇవ్వలేదు. సుమారు 12 ఏళ్లుగా పంటలు కోల్పోయాం. పై విషయాల దృష్ట్యా ప్రభుత్వం నష్టపరిహారాన్ని పెంచాలి.

- బిళ్లపాటి మధుసూదన్‌రెడ్డి, సర్వేపల్లి, ఆత్మకూరు(ఎం)

స్వామికి ఘనంగా నిత్యోత్సవాలు



బాలాలయంలో అలంకార సేవ నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్, జనవరి 3 : యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహుడి సన్నిధిలో బుధవారం నిత్యోత్సవాలు ఘనంగా జరిగాయి. వేకువజామున స్వయంభువులకు, బాలాలయ కవచమూర్తులకు ఆరాధనలు జరిపారు. ఆలయ మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి నిత్య తులసి అర్చనలు జరిపారు. అనుబంధ శివాలయంలో శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు, బిల్వార్చనలు, వ్రత మండపంలో శ్రీ సత్యనారాయణస్వామి వ్రత పూజలు స్మార్త సంప్రదాయం ప్రకారం జరిగాయి. సాయంత్రం బాలాలయంలో దర్బారు, జోడు సేవలు, స్వామి, అమ్మవార్లకు సహస్రనామార్చనలు కొనసాగాయి. స్వామికి బుధవారం భక్తుల నుంచి రూ.5,90,084 ఆదాయం సమకూరింది.

నేటి నుంచి నిత్య కల్యాణోత్సవాలు

యాదాద్రీశుడి సన్నిధిలో ఆరు రోజులుగా కొనసాగుతున్న అధ్యయనోత్సవాల కారణంగా ఆలయంలో మొక్కు కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, శ్రీ సుదర్శన హోమ పూజలు నిలిపివేశారు. బుధవారం అధ్యయనోత్సవాలు పరిసమాప్తి కావడంతో గురువారం నుంచి ఆలయంలో మొక్కు కల్యాణాలు.. బ్రహ్మోత్సవాలు.. శ్రీ సుదర్శన హోమ పూజలు ఆరంభం కానున్నాయని దేవస్థాన అధికారులు తెలిపారు.

నర్సరీల్లో ప్రతి మొక్కను సంరక్షించాలి



నర్సరీలో మొక్కలు పరిశీలిస్తున్న హరితహారం ప్రత్యేకాధికారి ప్రియాంకా వర్గీస్

హరితహారం ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్

చందంపేట, జనవరి 3 : వన నర్సరీల్లో పెంచుతున్న ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అటవీ శాఖాధికారులతో పాటు మండలస్థాయి అధికారులపై ఉందని హరితహార ం రాష్ట్ర ప్రత్యేక అధికారి, సీఎంవో ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ అన్నారు. బుధవారం ఆమె కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి మండలంలో ని మురుపునూతల గ్రామపంచాయతీ పరిధిలోని కోరుట్ల, గాగిళ్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇసుకబావి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వన నర్సరీలను పరిశీలించారు. వన నర్సరీల్లో పెరుగుతున్న ప్రతి మొక్కను సంరక్షించాలని అటవీ నర్సరీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం హరితహారాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నందున లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతిశాఖ అధికారి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె వెంట దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్, డీఎఫ్‌వో శాంతారాం, ఎఫ్‌డీఓలు సుదర్శన్ రెడ్డి, రవి, ఎఫ్ఆర్ఓ సర్వేశ్వర్, ఎంపీడీవో, తహసీల్దార్ ఉన్నారు.

హరితహారం మొక్కలు ఎండిపోకుండా కాపాడాలి

దేవరకొండ : నర్సరీ మొక్కలతో పాటు హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా ట సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. బుధవారం ఆయన దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో అటవీశాఖ, రెవెన్యూ, ఎంపీడీఓలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వన సేవకుల వేతనాలు త్వరలో అందేలా చర్యలు చేపడుతామన్నారు. ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నందున రికార్డుస్థాయిలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. సమావేశంలో దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్, డీఎఫ్ఓ శాంతారాం, ఎఫ్‌డీఓలు సుదర్శన్ రెడ్డి, రవి, చందంపేట మండల అటవీశాఖ అధికారి సర్వేశ్వర్, డివిజన్ లోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో జిల్లాను నంబర్‌వన్ గా నిలపాలి

నల్లగొండ విద్య : రానున్న పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలపాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఈవో చైతన్య జైని అధ్యక్షతన స్థానిక సెయింట్ ఆల్ఫోన్సెస్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా సన్నద్ధం చేయాలన్నారు. విద్యా బోధన చేయని, అలసత్వం వహించే ఉపాధ్యాయుల జాబితా తమ వద్ద ఉందని, వారిపై కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఈవో చైతన్య జైని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ ఎంలకు పదో తరగతి పరీక్షలపై సమావేశం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, నోడల్ అధికారి అంజిరెడ్డి, డీసీఈబీ కార్యదర్శి పున్న రవీందర్, హెచ్ ఎం సంఘం అధ్యక్షుడు బాలాజీ నాయక్, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, జీసీడీవో అరుణశ్రీ, హెచ్ ఎంలు పాల్గొన్నారు.

నిరాదరణకు గురైన వారికి తోడ్పాటు అందిస్తాం

● 12వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్

నల్లగొండ క్రైం, జనవరి3 : నిరాదరణకు గురైన వారికి తమ శాఖ నుంచి తోడ్పాటు అందిస్తామని 12వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన జిల్లాకేంద్రంలోని చారుమతి చైల్డ్ కేర్‌లో ఆరోగ్య సమస్యలపై బాధపడే చిన్నారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. అనారోగ్య సమస్యలను లెక్క చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కష్టపడి సాధన చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైల్డ్‌కేర్ సెంటర్ అధ్యక్షురాలు శ్యామలనాగసేనారెడ్డి, ఆర్ఎస్ఐ నాగేశ్వర్ రావు, మేనేజర్ భీమనపల్లి శ్రీకాంత్ , చిన్నారులు పాల్గొన్నారు.

6 వరకు సెలవుల్లో డీసీసీబీ సీఈవో

నల్లగొండ, జనవరి3 : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) సీఈవో కె.మదన్ మోహన్ మరోసారి సెలవులను పొడిగించుకున్నారు. గత నెల 10వ తేదీ నుంచి సెలవుల్లో ఉన్న ఆయన 22వ తేదీ వరకు సెలవులు పొడిగించుకొని ఆ తర్వాత 26వరకు సెలవుల్లో కొనసాగారు. తిరిగి 27న విధుల్లోకి వస్తారని భావించినప్పటికీని మరోసారి సెలవులు పెట్టారు. వాస్తవానికైతే ఈ నెల 2వ తేదీకి రావాల్సి ఉన్నప్పటికీని మళ్లీ ఆయన ఈ నెల 6వ తేదీ వరకు సెలవులు అవసరం ఉన్నాయంటూ డీసీసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. సీఈవో వరుసగా సెలవులు పెడుతూ వస్తుండటంతో ఇటీవల పాలకవర్గం జనరల్ మేనేజర్ నర్మదకు ఇన్‌చార్జి సీఈవోగా బాధ్యతలను అప్పగించిన విషయం తెలిసిందే.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

● కొండమల్లేపల్లి కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి, జనవరి3 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మార్కెట్‌యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కందులు క్వింటా రూ.5,450 మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎకరాకు రూ.8 వేలు వ్యవసాయానికి పెట్టుబడిగా త్వరలో ప్రభుత్వం అందజేయనున్నట్లు తెలిపారు. పంట దిగుబడుల విక్రయంలో దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని, నాణ్యతమైన కందులు తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, సర్పంచ్ అందుగుల ముత్యాలు, రైతు సమన్వయ కన్వీనర్ కేసాని లింగారెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

మద్దతు ధర పొందాలి

రైతులు మార్కెట్‌కు నాణ్యమైన కందులు తెచ్చి మద్దతు ధర పొందాలని హాకా జిల్లా చైర్మన్ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు వ్యవసాయ అధికారి లేదా వీఆర్‌వో నుంచి ధ్రువ పత్రం, పాస్ పుస్తకం ఫొటోస్టాట్ తీసుకురావాలని కోరారు. 12 శాతానికి మించి తేమ ఉండకుండా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. కందులు కొనుగోలు చేసిన పది రోజుల్లో రైతుల ఖాతాలో నగదు జమచేస్తామన్నారు. ఆయన వెంట మార్కెట్ కార్యదర్శి రాజేందర్, సురేందర్‌నాథ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి : ఎస్పీ

నల్లగొండ కల్చరల్, జనవరి3 : ఉర్సు ఉత్సవాలకు దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో గల హజ్రత్ సయ్యద్ షా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్న సందర్భంలో బుధవారం సాయంత్రం ఆయన దర్గాను సందర్శించి శాంతి భద్రతల విషయం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు, షీ టీమ్ వంటి వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఉర్సు ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్గా నిర్వాహకులు పోలీసు శాఖ సిబ్బంది సమన్వయంతో చూడాలని సూచించారు. ఆయన వెంట ఏఎస్పీ పద్మనాభరెడ్డి, సీఐలు శ్రీనివాస్, ఆదిరెడ్డి, దర్గా నిర్వాహకులు సయ్యద్ బషరుల్లా ఖాద్రి, జమాల్ ఖాద్రి, సమీఉల్లాఖాద్రి, ఉబేదుల్లాఖాద్రి, గౌస్ ఉల్లా ఖాద్రి, సల్మాన్, సిబ్బంది ఉన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

బాధ్యతగా పనిచేస్తే గుర్తింపు

నల్లగొండ క్రైం : బాధ్యతగా పనిచేస్తే సమాజంలో గౌరవంతో పాటు గుర్తింపు లభిస్తుందని ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన ఎస్పీ కార్యాలయంలో సీఐలుగా పదోన్నతులు పొందిన పలువురిని అభినందించి మాట్లాడారు. పదవులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, ఆ బాధ్యతలను సక్రమమైన మార్గంలో నిర్వహించాలన్నారు. పదోన్నతి పొందిన వారిలో సీఐలు సురేష్ బాబు, శివకుమార్, బాల గోపాల్, వీడీఆర్ ఎల్ ప్రసాద్, పీఎన్ డీ ప్రసాద్, శ్రీరాముల అయోధ్య, గౌరి నాయుడు, యాలాద్రి, ప్రసాద రావు తదితరులు ఉన్నారు.

ఇన్ఫర్మేషన్ పాయింట్

టీఎన్జీవోస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టౌన్, జనవరి3 : జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.చంద్రారెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, ఎం.శ్రవణ్‌కుమార్, కోశాధికారిగా ఎం.కమలాద్రి మరోసారి ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా ఏ.విశ్వేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా సిహెచ్.నరసింహాచారి, వి.లక్ష్మణమూర్తి, ఎం.మాధవి, వి.దయాకర్‌రెడ్డి, ఎస్.దుర్గామల్లేశ్వరి, కె.దయాకర్‌రావు, ఎం.శ్రీనివాసులు తదితరులను ఎన్నుకున్నారు.

యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శిగా కాశీరాం

నల్లగొండ టౌన్, జనవరి3 : తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శిగా పట్టణంలోని జమ్మలగూడకు చెందిన వడ్డెపల్లి కాశీరాం నియమితులయ్యారు. జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన కాశీరాంకు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘం గౌరవ సలహాదారుడు మందడి రాఘవరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఆవుల రామన్నయాదవ్, సురేష్ రెడ్డి, రాము, నాగార్జున, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

నాగార్జునసాగర్, జనవరి3 : నాగార్జునసాగర్ విజయవిహార్ అతిథి గృహంలో ఈ నెల 6,7తేదీల్లో నిర్వహించనున్న రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి పాపయ్య మాదిగ కోరారు. సాగర్ హిల్‌కాలనీలో విజయవిహార్ అతిథి గృహంలో బుధవారం శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల ఔనత్యాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు లింగాల పెద్దులు, ఆదాసు విక్రం, కిశోర్, శ్యాం, క్రాంతికుమార్, ప్రభు పాల్గొన్నారు.

6న జాబ్‌మేళా

నల్లగొండ విద్య, జనవరి 3 : టాటాస్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సహకారంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6న జిల్లా కేంద్రంలోని ప్రతీక్ మెమోరియల్ జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సీఈవో ఎంపీ.గోనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

పల్లెబాట

సమరానికి సన్నద్ధం





జిల్లాల విభజన, కొత్తగా పంచాయతీల ఏర్పాటు ప్రతిపాదన, మరోపక్క సర్పంచ్‌ల పదవికాలం ముగిసేందుకు ఆరు నెలల సమయం మాత్రమే ఉండడంతో పంచాయతీ ఎన్నికలకు అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక శాతం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నా.. సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు పూర్తిగా ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి. అయితే ప్రభుత్వం ఇటీవల రూపొందించిన నిబంధనలు రాజకీయ నాయకుల్లో దడపుట్టిస్తున్నాయి. మరోపక్క ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహులు అందుకు అవసరమైన సమాలోచనలు చేస్తున్నారు.

నల్లగొండ, ఆంధ్రజ్యోతి ప్రతినిధి/మోత్కూరు/చౌటుప్పల్‌టౌన్

- **పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళిలో మార్పులు**
- **ఓటర్లను ప్రలోభపెట్టినా, బెదిరించినా జైలుశిక్ష, జరిమానా**
- **జిల్లా అధికారులే చర్యలు తీసుకునే అధికారం**
- **నిబంధనలు వెల్లడించనున్న ఎన్నికల సంఘం**
- **పంచాయతీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సుల కొరత**
- **కర్ణాటక, మహారాష్ట్రల నుంచి దిగుమతి**
- **నెలాఖరులో వెళ్లనున్న ప్రత్యేక బృందం**
- **శరవేగంగా ఎన్నికల కసరత్తు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1552 పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికలు జరగనున్నాయి. సుమారు 19లక్షలకు మందికి పైగా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని జిల్లా అధికారులు ప్రణాళిక వేసుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి బూత్‌లో రెండు బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేస్తారు. ఒకటి వార్డు సభ్యులకు, మరొ కటి సర్పంచ్‌కు కేటాయిస్తారు. తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లు సర్పంచ్‌లకు, గులాబీ రంగు బ్యాలెట్ పేపర్లు వార్డు సభ్యులకు కేటాయించనున్నారు.

బ్యాలెట్ బాక్సుల కొరత

నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సుల సంఖ్య 3,855 కాగా, మరో 550 బ్యాలెట్ బాక్సులు కావాల్సిఉంది. ఇది మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రణాళికతో వేసుకున్న అంచనా. ఒకవేళ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో లేదా రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి నిర్ణయిస్తే మరికొంత కొరత ఏర్పడే ప్రమాదముంది. సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు సైతం బ్యాలెట్ బాక్సుల కొరత ఉంది. నల్లగొండ జిల్లాలో 3,855 బ్యాలెట్ బాక్సులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ఎంపీడీవో కార్యాలయాల నుంచి 1695, తహసీల్దార్ కార్యాలయాల నుంచి 1805 బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే నల్లగొండ జిల్లా కేంద్రానికి తరలించారు. మరో 350బాక్సులు దేవరకొండ నుంచి, 15 బాక్సులు పీఏపల్లి నుంచి ఇంకా జిల్లా కేంద్రానికి రావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న 3,855బాక్సుల్లో 196 పూర్తిగా పనికిరావని నిర్ధారించారు. మిగిలిన వాటిలో ఇప్పటివరకూ సుమారు 1500బాక్సులకు మరమ్మతులు చేసి పోలింగుకు సిద్ధం చేశారు.

నెలాఖరున ఇతర రాష్ట్రాలకు

స్థానికంగా బ్యాలెట్ బాక్సులకొరత ఉండటంతో ఇతర రాష్ట్రాలనుంచి బ్యాలెట్ బాక్సులు దిగుమతి చేసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా కర్ణాటక రాష్ట్రం కొప్పోలు నుంచి నల్లగొండ జిల్లాకు 550 బాక్సులు, అదే రాష్ట్రంలోని దారుల్ నుంచి యాదాద్రి జిల్లాకు 2,754 బాక్సులు, కర్ణాటక రాష్ట్రం దావణగిరి నుంచి సూర్యాపేట జిల్లాకు 3,221 బాక్సులు దిగుమతి చేసుకోనున్నారు. వీటి వ్యయానికి సం బంధించిన బడ్జెట్ ఇంకా విడుదల కాక పోవడంతో అధికారులు వేచి చూస్తున్నారు. ఏదీ ఏమైనా మూడు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలు వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి నెలాఖరు కల్లా ఉమ్మడి జిల్లాకు కావాల్సిన బాక్సు లను దిగుమతి చేసుకునే కార్యక్రమం జరుగు తోంది. గత నెల 28న ఉమ్మడి జిల్లా నుంచి గుర్తించిన సిబ్బందిని రాష్ట్ర స్థాయిలో జరిగిన మాస్టర్ ట్రైనర్ శిక్షణకు పంపారు.

జిల్లాల వారీగా ఇలా...

నల్లగొండ జిల్లాలో 502 పంచాయతీలు ఉండగా, అందులో 495 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 495 పంచాయతీల్లో 5,022 వార్డు మెంబర్ల ఎన్నికకు 5,524 పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి దశలో దేవరకొండ, మలి దశలో మిర్యాలగూడ, మూడో దశలో నల్లగొండ రెవెన్యూ డివిజన్‌కు ఎన్నికలు నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు, 3,354 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు గానూ 3,394 పోలీంగ్ కేంద్రాలను గుర్తించారు. యాదాద్రి జిల్లాలో 334 గ్రామ పంచాయతీలు, 3,148 వార్డులకు 3,141 పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

రాజకీయ నాయకుల్లో దడ

ఎన్నికల సంఘం కొత్తగా రూపొందించిన ఈ నిబంధనలు రాజకీయ నాయకుల్లో దడ పుట్టిస్తున్నాయి. నయానో.. బయానో.. ప్రలోభాలకు గురిచేసో ఓట్లు రాబట్టుకుని గెలు పొందిన వారు తాజా పరిణామాలతో కలత చెందుతున్నారు. పంచాయతీ ఎన్నికలు గతంలో కన్నా.. ఈసారి పకడ్బందీగా జరిగే అవకాశం ఉండడంతో రాజకీయ నాయకులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికల సమయంలో ముద్రించే కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, ప్లకార్డులపై పబ్లిషర్, ప్రింటింగ్ ప్రెస్ చిరునామా తప్పనిసరిగా ఉండాలి. లేని పక్షంలో అభ్యర్థికి ఆరు నెలల జైలుశిక్ష విధించే అవకాశముంది. ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘించిన వారిపైన కలెక్టర్, ఎస్పీ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోనున్నారు. గతంలో ఎన్నికల కమిషన్‌కు నివేదించి అక్కడినుంచి వెలువడే ఆదేశాల మేరకే చర్యలు తీసుకునేవారు. జిల్లా, మండల పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలింగ్‌కు 48గంటల ముందుగానే ఎన్నికల ప్రచారం ముగించాల్సి ఉంటుంది. ఈ నిబంధ నలు ఉల్లంఘిస్తే రెండేళ్ల వరకు జైలుశిక్షతోపాటు జరిమానా కూడా విధించే అవకాశముంది. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడా నికి ప్రయత్నిస్తే ఐదేళ్ల వరకు జైలుశిక్ష పడ నుంది. పోలింగ్ కేంద్రాన్ని ఆక్రమించినా.. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని బెది రించినా.. ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష. ఓటు వేయకుండా ఎస్సీ, ఎస్టీలను అడ్డుకున్నా.. బెదిరించినా.. తాము సూచించిన అభ్యర్థికే ఓటు వేయాలని ఒత్తిడి చేసినా.. ఆరు నెలల నుంచి ఐదేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. ఇతరుల పేరుతో ఓటు వేయడానికి ప్రయత్నించి పట్టుబడితే ఏడాది జైలు, జరిమానా విధించే విధంగా మార్పులు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎవరైనా ప్రచారం చేస్తే రూ.250ల చొప్పున జరిమానా విధిస్తారు. ఈ ఏడాది పంచా యతీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నా హాలు చేస్తున్న నేపథ్యంలో కొత్తగా పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమల్లోకి తీసుకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.



ఎన్నికల వ్యయం లెక్కలు

ఎన్నికల వ్యయం వివరాలు చూపించకుండా నిర్లక్ష్యం చూపిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులపై రాష్ట్ర ఎన్నికల సంఘం కొరడా ఝులిపించడం రాజకీయ వర్గాల్లో కలకలం సృషిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి ఎన్నికల ఖర్చులు చూపించని 8వేల మంది ప్రజాప్రతినిధులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా ప్రతినిధుల్లో ఎన్నికల వ్యయం వివరాలు అందజేయని వారిని 2020 డిసెంబరు వరకు (మూడేళ్లపాటు) ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా వారిని అనర్హులుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయని వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ఇదేతొలిసారి. ఈ ఏడాది జరగనున్న పంచాయతీ ఎన్నికలు, 2019లో జరగనున్న మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీరంతా అనర్హులు. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఫలితం వెల్లడైన తర్వాత 45 రోజుల్లోగా ఎన్నికల సంఘానికి ఖర్చుల వివరాలు అందజేయాల్సిఉంటుంది.

ఆగస్టు 2తో ముగియనున్న పదవీకాలం

గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీకాలం ఆగస్టు 2తో ముగియ నుంది. అప్పటి లోగా ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది. 500 మంది జనాభా దాటిన తండాలు, ఇతర గూడేలను పంచాయతీలుగా మార్చడానికి ప్రభుత్వం ప్రదిపాదనలు కోరింది. ఈ మేరకు జిల్లా అధికారులు ప్రతి పాదనలు కూడా పంపారు. గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకోవడం లాంటి పనులను చేపట్టింది.


గ్రామాల్లో ఎన్నికల సందడి

నూతన సంవత్సరం ప్రారంభంలోనే గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక ఎన్నికలను గడువులోపే నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఆశావాహులు అందుకు అవసరమైన సమాలోచనలు చేయడంతోపాటు అనుచరులు, కార్యకర్తల మద్దతును కూడగట్టడంలో నిమగ్నమయ్యారు. పదవులకోసం ఎదురు చూస్తున్న మండల, గ్రామస్థాయి నాయకులు అప్పుడే ఎన్నికలపై దృష్టి సారించారు. కొంత మంది సర్పంచ్, వార్డు సభ్యుల పదవులపై దృష్టి పెట్టగా, మరికొంతమంది ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులపై అంచనాలు వేసుకుంటున్నారు. ప్రధానంగా ఈ ఏడాదిలో ముందుగా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల పదవులపై అన్ని రాజకీయ పార్టీలు దృష్టిపెట్టాయి. ఆగస్టు 2తో ముగియనున్న గ్రామ పంచాయతీల పాలక వర్గాల ఎన్నికలను మూడు మాసాల ముందుగా పెట్టుకొనే వీలు ప్రభుత్వానికి ఉంది. ఆ క్రమంలో అన్ని విషయాలు అనుకూలిస్తే మే, జూన్ మాసాల్లో ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించవచ్చునని అధికార వర్గాలు బావిస్తున్నాయి. అందుకు అవసరమైన కసరత్తును ఎన్నికల సంఘం వేగవంతం చేసింది. కాగా, ఎన్నికల సంఘం చర్యలు ప్రారంబించడంతో గ్రామాలలో ఎన్నికల వేడి మొదలైందని చెప్పవచ్చు.



పరిమితి దాటితే..

యాదాద్రి భువనగిరి జిల్లాలో 334 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం 10వేల జనాభా దాటిన పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.80 వేలు, వార్డు సభ్యుడు రూ.10వేలకు మించి ఎన్నికల ఖర్చు చేయరాదు. 10వేలలోపు జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.40వేలు, వార్డుసభ్యుడు రూ.6వేలకు మించి ఖర్చు చేయ రాదు. కానీ, గత పంచాయతీ ఎన్నికల్లో ఇందుకు ఎన్నోరెట్లు ఎక్కువగా సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు ఖర్చుచేశారన్నది బహిరంగ రహస్యం. ఈ సంవత్సరం జరిగే ఎన్నికల్లో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా ఎన్నికల నిబంధనలు ఉండడంతో గతంలో మాదిరిగా డబ్బు పంచడం అంత సులువు కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. పరిమితికి మించి ఖర్చుచేస్తే వేటు పడే ప్రమాదముంది.





ఓటుకు నోటు ఇస్తే జైలే...

స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటివరకు జరి గిన వాటికి ఇక ముందు జరగనున్న ఎన్నికలకు చాలా మార్పులు రాబోతున్నాయి. ఓట్లకోసం నోట్లు పంచితే.. ఊచలు లెక్కించే చట్టం రాబోతుంది. ఇప్పటివరకు ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టిన, ఓట్లకోసం డబ్బులు, ఇతర వస్తువులు పంపిణీ చేసినా అభ్యర్థులు పట్టుబడినప్పుడు స్థానిక అధికారులు ఎన్నికల కమిషన్‌కు నివేదిస్తే వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకు నేవారు. ఇకముందు పంచాయతీ ఎన్నికల్లో ఓట్లకోసం డబ్బులు పంచినా.. ఇతర ఎలాంటి అక్రమాలకు పాల్పడినా.. చట్టపరమైన తీసుకునే అధికారాన్ని జిల్లాస్థాయి అధికారులకే కట్టబెట్టబోతున్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలనుంచే ఈ ఆదే శాలు అమలు కానున్నాయి.

నల్లగొండ జిల్లా గ్రంథాలయం



గ్రంథాలయం బాట

వివిధ బాషల పుస్తకాలు అందుబాటులో ఉంచిన దృశ్యం



అన్ని రకాల పుస్తకాలు వరుస క్రమంలో

విజ్ఞాన భాండాగారం

- **గ్రంథాలయంలో 69,989పుస్తకాలు**
- **అందుబాటులో సుమారు 5వేల పోటీ పరీక్షల మెటీరియల్**
- **8501మంది శాశ్వత సభ్యత్వాలు**
- **ఆర్‌వో వాటర్ ప్లాంట్లు, కుర్చీల ఏర్పాటు**
- **దాతల సహకారంతో మౌలిక వసతుల కల్పన**



నల్లగొండ విద్య, జనవరి 3 : చినిగిన చొక్కా అయినా తొడుక్కో... కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో కందుకూరి వీరేశలింగం అన్న మాట ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచింది. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు యువత గ్రంథాలయాల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. నిరుద్యోగ అభ్యర్థులు పెద్దఎత్తున గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకపఠనం చేస్తున్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం పాఠకులతో గతంలో ఎన్నడూ లేని విధంగా కిక్కిరిసిపోతోంది. గ్రంథాలయం తెరిచిన గంటలోపే సీట్లన్నీ భర్తీ అవుతున్నాయి. అయితే గతంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో గ్రంథాలయం పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుండేది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికోసం రాష్ట్రవ్యాప్తంగా నిధులను విడుదల చేస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతోంది. జిల్లా గ్రంథాలయంలో మొత్తం 69,989 పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. అందులో సుమారు 5వేల పుస్తకాలు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకోసం ఏర్పాటుచేశారు. గ్రంథాలయంలో ఇప్పటి వరకు 8501మంది పాఠకులు శాశ్వత సభ్యత్వాలను తీసుకున్నారు. ప్రస్తుత గ్రంథా లయ చైర్మన్ రేకల భద్రాద్రి ప్రత్యేక చొరవ తీసు కుని కలెక్టర్, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా గ్రంథాలయంలో అన్నిమౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపిస్తున్నారు. అందులో భాగంగా పాఠకులకోసం మెరుగైన వసతులు కల్పిస్తున్నారు.

అందుబాటులో 69,989 పుస్తకాలు

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులకోసం పెద్దఎత్తున పుస్తకాలను అందుబాటులో ఉంచారు. జిల్లా గ్రంథాలయంలో 69,989పుస్తకాలను అందుబాటులో ఉంచగా, అందులో సుమారు 5వేల పుస్తకాలు పోటీ పరీక్షలకోసం ఏర్పాటు చేశారు. ఇందులో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలకు సంబంధించిన పుస్తకాలు సైతం అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది దాతల సహకారంతో మరిన్ని పుస్తకాలను సమకూర్చేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. డీఎస్సీ అభ్యర్థులకోసం వంద పుస్తకాలను ఏర్పాటు చేశారు. గ్రంథాలయంలో సుమారు 20 పత్రికలు అందుబాటులో ఉంటున్నాయి. ఉర్దూ మీడియానికి సంబంధించి 5, ఇంగ్లీష్ మీడియం 8పత్రికలు, వీటికి అదనంగా ఉన్నాయి. కొత్త పుస్తకాలతో కలెక్టర్‌కు గ్రంథాలయ పాలకులు ప్రతిపాదనలు పంపించారు.



పాఠకులకు మెరుగైన అవకాశాలు

గ్రంథాలయంలో సన్నద్ధమయ్యే పాఠకులకు గ్రంథాలయ పాలకులు మెరుగైన అవ కాశాలు కల్పిస్తున్నారు. జీవిత సభ్యత్వాన్ని కేవలం రూ.100లకు అందిస్తున్నారు. రూ.10లకు నెట్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఇప్పటికే నెట్ సౌకర్యం అందుబాటులో ఉంది. రానున్న రోజుల్లో భోజనం సౌకర్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా పాఠకులు సొంత పుస్తకాలను తెచ్చుకుని అభ్యసించే విధంగా అవకాశం కల్పించారు. దీంతో గ్రంథాలయానికి పాఠకుల తాకిడి పెరిగింది.

మౌలిక వసతుల కల్పన

జిల్లా గ్రంథాలయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా దాతల సహకారంతో రైటింగ్ ఫ్యాడ్ ఇతర వస్తువులను సమకూర్చారు. కలెక్టర్ నిధులతో 80 కుర్చీలు అందుబాటులో ఉంచారు. అదేవిధంగా రూ.94 వేలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే రీడింగ్ రూమ్‌లతోపాటు మరుగుదొడ్ల మరమ్మతులను చేపట్టారు. రూ.15లక్షల ఎంపీ నిధులతో రానున్న రోజుల్లో రీడింగ్ హాల్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇకపోతే మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3లక్షలతో చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో రానున్న రోజుల్లో జిల్లా గ్రంథాలయాన్ని మరింత తీర్చిదిద్దేందుకు అధికారులు కృత నిశ్చయంతో ఉన్నారు.

నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆనందం

జిల్లా గ్రంథాలయంలో గతంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆదరణ కరువైంది. తాజాగా ప్రభుత్వం, పాలక మండలి కృత నిశ్చయంతో గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలకు సైతం నోటిఫికేషన్లు విడుదల చేస్తుంది. ఈ ఉద్యోగాలకు సంబంధించి అన్ని పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతున్నారు. అదేవిధంగా పాఠకులకోసం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వారికి అందుబాటులో ఉండేవిధంగా భోజన, నెట్ సౌకర్యం అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో ఉద్యోగాలకోసం కుస్తి పడుతున్న అభ్యర్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రానున్న రెండేళ్లలో ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు పెద్ద ఎత్తున చేపట్టే అవకాశాలు ఉండడంతో నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు గ్రంథాలయాలకు పెద్ద ఎత్తున వస్తున్నారు.

సీఎం కేసీఆర్ చొరవతోనే అభివృద్ధి

సీఎం కేసీఆర్ చొరవతోనే రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతోంది. విద్యా అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలతోపాటు గ్రంథాలయాలకు నిధులు విడుదల చేసి అన్నిసౌకర్యాలు కల్పిస్తున్నారు. గ్రంథాలయా భివృద్ధి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ప్రజాప్రతినిధుల సహకారం కూడా ఎంతో ఉంది. త్వరలో రూ.10కే భోజనాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రానున్న రోజుల్లో గ్రంథాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- రేకల భద్రాద్రి
గ్రంథాలయ సంస్థ చైర్మన్, నల్లగొండ

అందుబాటులో పుస్తకాలు



డీఎస్సీ ఉద్యోగంకోసం కష్టపడి సాధన చేస్తున్నా. గ్రంథా లయంలో డీఎస్సీకి సంబంధించి అన్ని పుస్త కాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీలో గ్రంథాలయంలో వినియోగించుకుని ఉద్యోగం సాధించుకు నేందుకు కష్టపడుతున్నా. గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

- పి.శ్రీదేవి, డీఎస్సీ అభ్యర్థి

వసతుల కల్పన అద్భుతం



జిల్లా గ్రంథాలయంలో గతంలో కంటే మెరుగైన వసతులు కల్పించారు. గతంలో పుస్తకాలు అందుబాటులో ఉండేవి కావు. ప్రస్తుతం పాఠకులకు అవసరమైన పుస్తకాలను వెంటనే సమకూర్చడంలో ప్రస్తుత పాలకులు శ్రద్ధ కనబరుస్తున్నారు. పాఠకుల కోసం తాగునీరు, కుర్చీలు, ఫ్యాన్లు, నెట్ తదితర సౌకర్యాలను కల్పించడం సంతోషం

- శ్రవణ్‌కుమార్, నిరుద్యోగ అభ్యర్థి

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజ్‌నీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంపాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్ధక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్‌ఐపిజిఆర్


న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase

10th Biology

due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution. Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

నోరు తిరుగుతోందా?



How can a
clam cram
in a clean
cream can?

సామెత

శతకోటి దరిద్రాలకు
అనంతకోటి ఉపాయాలు


ఒకటికి మూడు



చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3 बगुला


రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలు పెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
నిచ్చెన


నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

బొమ్మ గీయండి



మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



సంక్షిప్తం

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

నల్లగొండ కల్చరల్, జనవరి 3 : యువత సామాజిక బాధ్యతను కలిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని క్షేత్ర ప్రచార అధికారి గుత్తా కోటేశ్వర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాలులో నెహ్రూ యువ కేంద్రం, అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ నాయకత్వ శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు యువత ముందుండాలన్నారు. డీవైఎస్‌ఓ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలను, వ్యక్తిత్వ వికాసాన్ని కలిగి ఉండాలన్నారు. కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ మిర్యాల యాదగిరి మాట్లాడుతూ యువత దేశభక్తిని కలిగి ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో అభినవ్ యూత్ అధ్యక్షుడు గంజి రాజేందర్, ప్రోగ్రాం ఇన్‌చార్జి యాదగిరి, డీజీ నామిని, భూపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రాక్షి నర్సింహ, చాపల యాదయ్య, సురేష్‌గుప్తా, రెడ్డిపల్లి రమేష్, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘాల సమాఖ్య డివిజన్ అధ్యక్షుడిగా వెంకన్న

నల్లగొండ టౌన్, జనవరి 3 : యువజన సంఘాల సమాఖ్య డివిజన్ అధ్యక్షుడిగా పానగల్లుకు చెందిన రుద్రాక్షి వెంకన్నను నియమిస్తూ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చాపల యాదయ్య జిల్లా అధ్యక్షుడితో కలిసి వెంకన్నకు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నియమితులైన రుద్రాక్షి వెంకన్న మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.

నీలగిరి కళాశాలలో శిక్షణ తరగతులు ప్రారంభం

నల్లగొండ విద్య, జనవరి 3 : మహేంద్ర ప్రైడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంటర్వ్యూ, ఇంగ్లీష్, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు బుధవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు ఉపాధి కొరకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలోని ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో టాస్క్‌లో నమోదు చేసుకున్న విద్యార్థులకు శిక్షణను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేంద్ర ప్రైడ్ ప్రతినిధి లోకేష్, టీపీవో అధికారి ఎస్.నగేష్, డైరెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాలెన్నో..

- పెట్రోలు బంక్‌లన్నీ సక్రమమేనా..
- తనిఖీలు నిర్వహిస్తే బహిర్గతం కానున్న అక్రమాలు..
- కుట్ర చేసిన వారిపైనే కేసు నమోదు చేసిన పోలీసులు...



తూనికల, కొలతల శాఖ కార్యాలయంలో కాలిపోయిన సీజ్ చేసిన బంక్‌కు సంబంధించిన పరికరాలు (ఫైల్)

సూర్యాపేటక్రైం, జనవరి 2: కల్తీకి, మోసాలకు జిల్లా కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. విక్రయించే వస్తువుల్లో, తూకాల్లో మోసాలు జరుగుతున్నాయి. కల్తీ, తూకాల్లోని మోసాలను అరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు అక్రమాలకు పాల్పడుతుండడంతో అక్రమ వ్యాపారాలు చేసే వారికి అడ్డులేకుండా పోయింది. ఎవరైనా వినియోగదారులు కల్తీ, తూకాల్లోని మోసాలపై ఫిర్యాదులు చేస్తే కనీసం పట్టించుకోవడం లేదు. వినియోగదారులు పట్టువదలకుండా ఫిర్యాదులు చేస్తే మాత్రం తూతూ మంత్రంగా దాడులు చేసి శాంపిల్స్ సేకరిస్తున్నారు. వాటిని పరీక్షల నిమిత్తం పంపించే విషయంలో అవినీతికి పాల్పడుతూ అక్రమాలు బయట పడకుండా సహకరిస్తున్నారు. ఇలాంటివి జిల్లాలో ఎన్నో జరుగుతున్న బహిర్గతం కావడం లేదు. పెట్రోల్, డిజిల్‌లో కల్తీ జరిగిందని, తక్కువగా వస్తుందని వినియోగదారులు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. అయిన అధికారులు మాత్రం ఆశించిన మేర స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కానీ ఇటీవల హుజూర్‌నగర్ కేంద్రంలోని ఓ బంక్‌లో పెట్రోల్ తక్కువగా వస్తుందని ఓ వినియోగదారుడు తూనికల, కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు జిల్లా తూనికల, కొలతల శాఖ అధికారి బంక్‌ను సందర్శించి పంప్‌లోని పల్సర్ మిషన్‌ను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అయితే సదరు బంక్ యజమాని బంక్‌లో జరుగుతున్న అక్రమాలు సీజ్ చేసిన పల్సర్ మిషన్‌ను పరీక్షలకు పంపితే ఖచ్చితంగా బయటపడుతుందని భావించాడు. అందుకు ఆధారాలు లేకుండా సంబంధిత శాఖ అధికారికి డబ్బు ఆశ చూపి సీజ్ చేసిన పరికరాలను కాల్చి వేశారు. దీంతో బంక్‌లో ఎప్పటి నుంచో అక్రమాలు జరుగుతున్నాయని స్వయంగా బంక్ యజమాని అంగీకరించాడు. పోలీసులు మాత్రం పరికరాలను తగులపెట్టిన వారిపై మాత్రమే కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. కానీ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్, డీజిల్ తక్కువగా వచ్చే విధంగా మిషన్‌ను టాంపరింగ్ చేసిన వ్యక్తిపై మాత్రం కేసులు నమోదు చేయలేదు. కానీ పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేయకపోవడంలోని ఆంతర్యం అర్థం కావడం లేదు.

రెన్యువల్ చేసుకోని బంక్ యజమానులు..

జిల్లాలో 80పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. అందులో ఐవోసీ 40, హెచ్‌పీసీఎల్ 25, బీపీసీఎల్ 15బంక్‌లు ఉన్నాయి. ఈ బంక్‌ల ద్వారా ప్రతి రోజు సుమారుగా పెట్రోల్ లక్ష లీటర్లు, డీజిల్ 5లక్షల లీటర్ల వరకు అమ్మకాలు నడుస్తుంటాయి. అయితే ప్రతి ఏడాది బంక్‌లకు సంబంధించిన యజమాన్యాలు వారి బంక్‌ల్లో అమర్చిన పంపులకు సంబంధించిన అనుమతులను సంబంధిత తూనికల, కొలతల శాఖ కార్యాలయం నుంచి రెన్యువల్ చేసుకోవాల్సి ఉంది. ఆ సమయంలో సంబంధిత శాఖ అధికారులు పంపులను పరిశీలించి సీల్ వేస్తారు. రెన్యువల్ చేసుకోవడానికి ప్రభుత్వానికి బంక్ యజమాన్యాలు ఒక్కొక్క పంప్‌కు రూ.1,500 చెల్లించాల్సి ఉంది. జిల్లాలో ఉన్న 80బంక్‌లకు సంబంధించి పదుల సంఖ్యలో మాత్రమే రెన్యువల్ చేసుకున్నట్లు సమాచారం. రెన్యువల్ చేసుకోని బంక్‌లపై చర్యలు చేపట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యవహరిస్తుండడంతో వినియోగదారులు మోస పోవాల్సి వస్తుంది.

ఒక్క హుజూర్‌నగర్ బంక్‌లోనే అక్రమాలా..

జిల్లాలో ఇటీవల హుజూర్‌నగర్ బంక్‌లో అ క్రమాలు ఇటీవల వెలుగు చూశాయి. వినియోగదారుడు తాను కొనుగోలు చేసిన పెట్రో ల్ తక్కువగా వచ్చిందని గుర్తించి ఫిర్యాదు చే యడంతో అక్రమ దందా బహిర్గతమైంది. ఎంతో మంది వినియోగదారులు వారి వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకొని వెళ్తున్నారు. జిల్లాలోని బంక్‌లన్నింటిని సంబంధిత శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తే బంక్‌ల్లో జరిగే అక్రమాలు జరుగుతున్నాయి

టాంపరింగ్ చేసిన వ్యక్తిపై చర్యలేవీ..

హుజూర్‌నగర్ బంక్‌లో పెట్రోల్ తక్కువగా వచ్చే విధంగా పంపులోని మిషన్‌ను టాంపరింగ్ చేశారు. దాని ద్వారా కొనుగోలు చేసిన వినియోగదారులకు తక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ వస్తుంది. దీని వలన బంక్ యజమాన్యం పెద్ద ఎత్తున అక్రమ మార్గంలో డబ్బు సంపాదిస్తున్నారు.

అయితే అక్రమాలు చేయించిన యజమాని కంటే అసలు మిషన్‌ను టాంపరింగ్ చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. కనీసం పెట్రోల్ పంప్ మిషన్‌ను టాంపరింగ్ చేసిన వ్యక్తి ఎవరు అనే విషయాన్ని కూడా గుర్తించలేదు. అయితే సంబంధిత టాంపరింగ్ చేసిన వ్యక్తి కేవలం ఒక హుజూర్‌నగర్ బంక్‌లోనే టాంపరింగ్ చేశాడంటే నమ్మే పరిస్థితి లేదు. ఇలాంటి అక్రమాలు జిల్లాలోని ఎన్ని బంక్‌ల్లో కొనసాగుతుందో తెలియాలంటే టాంపరింగ్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించాల్సి ఉంది. అప్పుడు బంక్‌ల్లో జరిగే అక్ర మాలు అరికట్టే అవకాశాలు లేకపోలేదు.

నృసింహుడి క్షేత్రంలో అధ్యయనోత్సవాలు..

పరిసమాప్తం

యాదాద్రి టౌన్, జనవరి 3 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు బుధవారం ఆరోరోజు భగవద్రామానుజుల అవతరణ, లక్ష్మీనారసింహుడి అలంకార సేవాపర్వాలతో పరిసమాప్తమయ్యాయి. పరమ భక్తాగ్రేసరులు నమ్మళ్వార్లు పరమపదించి.. మళ్లీ భగవద్రామానుజులుగా అవతరించి, వైకుంఠనాథుడితోపాటు భక్తులతోపూజలు అందుకునే ఘట్టాన్ని ఆచార్యులు సంప్రదాయరీతిలో వైభవంగా నిర్వహించారు. ఆరురోజులుగా శ్రీవైష్ణవ పాంచ రాత్రాగమ శాస్త్రరీతిలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా దుష్టశిక్షణ, శిష్టరక్షణకు శ్రీమహావిష్ణువు అవతరించిన దివ్య అవతారాలతో భక్తులకు దర్శనమిచ్చారు. చివరిరోజు లక్ష్మీనృసింహుడిగా పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాల ఆభరణాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చకులు బాలాలయ కల్యాణమండపంలో ఊరేగించారు. అర్చకులు, వేదపండితులు, రుత్వికులు ప్రబంధ పారాయణ పఠనం జరిపారు. ఈ ప్రబంధ పఠన పర్వాలతో ఆరు రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన అధ్యయనోత్సవాలు పరసమాప్తమైనట్లు ఆచార్యులు భక్తులకు వివరించారు. ఈ ఆధ్మాత్మిక పర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లన్ థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నర్సింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, వేద పండితులు, అర్చకులు మంగళగిరి నరసింహమూర్తి, రుత్వికులు నల్లన్ థిఘళ్ శ్రీనివాసాచార్యులు, నల్లన్ థిఘళ్ కొండమాచార్యులు, శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఆలయ పేష్కార్ దోర్బల భాస్కరశర్మ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నారసింహావతార విశిష్టత





పరమపథనాథుడిగా దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహుడు, పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

లోకకల్యాణం కోసం శ్రీమన్నారాయణుడు దశావతారాల్లో దుష్టశిక్షణ.. శిష్ట సంరక్షణ జరపారని, దశావతారాల్లో నాలుగో అవతారం శ్రీనృసింహావతారమని, పరమ భక్తుడైన ప్రహ్లాదుడి కోరిక మేరకు అచేతనమైన స్థంభంనుంచి ఆవిర్భవించి రాక్షస సంహారం జరిపారు. సుందరాతి సుందరుడుగా స్తోత్రించబడి జగద్రక్షణ చేసిన విలక్షణతత్వమే నృసింహావతారమని, యాద రుషి తపస్సుతో యాదాద్రిక్షేత్రంలో పంచనారసింహుడిగా అవతరించి భక్తుల కోర్కెలు తీర్చుతున్నారని అలంకార సేవ విశిష్టతను ఆచార్యులు భక్తులకు వివరించారు.

సంప్రదాయరీతిలో మార్గళి వేడుకలు

శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం ధనుర్మాస సంప్రదాయరీతిలో వైభవంగా జరిగాయి. ప్రభాతవేళ బాలాలయ మండపంలో ఆండాల్ అమ్మవారికి స్నపన తిరుమంజనాలుచేసి దివ్యమనోహరంగా అలంకరించి తిరుప్పావై పాశుర పారాయణాలు జరిపారు. అనంతరం కట్టె పొంగళి నివేదనచేసి భక్తులకు వితరణ చేశారు. దివ్య ప్రబంధ సారమైన తిరుప్పావై పాశుర వైభవంలో 19వ పాశురంలో నీళాదేవితో శ్రీకృష్ణ పరమాత్ముడి దివ్య దర్శనాన్ని అనుగ్రహించమని గోదాదేవి కోరుతుందని నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు భక్తులకు వివరించారు.

వంట సిబ్బంది, ప్రిన్సిపాల్ గొడవ

- వంట చేయకుండానే పాఠశాల నుంచి వెళ్లిపోయిన సిబ్బంది

ఆర్వపల్లి, జనవరి3: అర్వపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, వంట సిబ్బంది మధ్య వివాదం జరిగింది. బుధవారం సాయత్రం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ శమంతకమణి, ఆరుగురు వంట మనుషుల మధ్య వివాదం జరిగింది. సాయంత్రం వంట మనుషులు ప్రిన్సిపాల్ శమంతకమణి వేధింపులు తట్టుకోలేక వెళ్లిపోయారు. దీంతో పాఠశాలలో ఉన్న బాలికలతో ప్రిన్సిపాల్ కురగాయలు కోయించారు. విద్యార్థులు వంట చేసిన దృశ్యాలను విలేకరులు చిత్రీకరించడంతో తన పరిమిషన్ లేకుండా ఎందుకొచ్చారని ప్రిన్సిపాల్ విలేకరులతో వాద్వాగానికి దిగారు. ప్రిన్సిపాల్ శమంతకమని భర్త రెండు రోజుల నుంచి అదే పాఠశాలలో ఉంటున్నారు. ఒక విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా ఆమె తండ్రి పుట్టిన రోజు చేయాలని పాఠశాలకు రాగా ఎందుకు వచ్చావని ప్రిన్సిపాల్ భర్త నిలదీశాడు. దీంతో విద్యార్థి తండ్రి నువ్వు ఎవరని అడగడంతో నేను ప్రిన్సిపాల్ భర్తనని దబాయించి గొడవ పడ్డాడు. మూడు రోజుల క్రితం శనగ గింజలలో పురుగులు రావడంతో విద్యార్థినిలు తిన లేక ఇంబ్బందులు పడ్డారు. ప్రిన్సిపాల్ వివాదాల మధ్య విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారు.

సంక్షిప్తం

యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నల్లగొండ కల్చరల్, జనవరి 3 : యువత సామాజిక బాధ్యతను కలిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని క్షేత్ర ప్రచార అధికారి గుత్తా కోటేశ్వర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాలులో నెహ్రూ యువ కేంద్రం, అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ నాయకత్వ శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు యువత ముందుండాలన్నారు. డీవైఎస్ఓ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలను, వ్యక్తిత్వ వికాసాన్ని కలిగి ఉండాలన్నారు. కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ మిర్యాల యాదగిరి మాట్లాడుతూ యువత దేశభక్తిని కలిగి ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో అభినవ్ యూత్ అధ్యక్షుడు గంజి రాజేందర్, ప్రోగ్రాం ఇన్‌ఛార్జి యాదగిరి, డీజీ నామిని, భూపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రాక్షి నర్సింహ, చాపల యాదయ్య, సురేష్‌గుప్తా, రెడ్డిపల్లి రమేష్, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘాల సమాఖ్య డివిజన్ అధ్యక్షుడిగా వెంకన్న

నల్లగొండ టౌన్, జనవరి 3 : యువజన సంఘాల సమాఖ్య డివిజన్ అధ్యక్షుడిగా పానగల్లుకు చెందిన రుద్రాక్షి వెంకన్నను నియమిస్తూ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చాపల యాదయ్య జిల్లా అధ్యక్షుడితో కలిసి వెంకన్నకు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నియమితులైన రుద్రాక్షి వెంకన్న మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.

నీలగిరి కళాశాలలో శిక్షణ తరగతులు ప్రారంభం

నల్లగొండ విద్య, జనవరి 3 : మహేంద్ర ప్రైడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంటర్వ్యూ, ఇంగ్లీష్, సాఫ్ట్, కమ్యూనికేషనX స్కిల్స్‌పై విద్యార్థులకు బుధవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు ఉపాధి కొరకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలోని ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో టాస్క్‌లో నమోదు చేసుకున్న విద్యార్థులకు శిక్షణను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేంద్ర ప్రైడ్ ప్రతినిధి లోకేష్, టీపీవో అధికారి ఎస్.నగేష్, డైరెక్టర్ మధుసూదనX తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పవిత్రతను కాపాడాలి

- భక్తులు సమర్పించిన ప్రతి పైసా భక్తులకే చెందాలి
- ఆధ్యాత్మిక తెలంగాణకు పాటుపడాలి
- మౌలిక వసతుల కల్పనకు కృషిచేయాలి
- విద్యుతX శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి
- చెర్వుగట్టు దేవస్థాన చైర్మన్‌గా నల్ల వెంకన్న ప్రమాణస్వీకారం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి), జనవరి3 : దేవాలయాల పవిత్రతను కాపాడుతూనే భక్తుల మనోభావాలకు అనుగుణంగా ధర్మకర్తల మండలి పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూచించారు. నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు. కానుకలు, మొక్కుబడుల రూపంలో భక్తులు దేవస్థానికి సమర్పించే ప్రతీ పైసా సేవల రూపంలో వారికే చెందాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని సూచించారు. దేవస్థానానికి సంబంధించి అన్యాక్రాంతమైన భూముల స్వాధీనానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవస్థాన అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తనతో పాటు ఈ మండలంలో తెలంగాణ ఉద్యమ జెండా మోసిన కార్యకర్తలకే అవకాశం ఇవ్వాలని మంత్రి చేసిన సూచన మేరకే నల్ల వెంకన్నకు చైర్మన్ పదవి దక్కిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక దేవస్థాన ఆదాయం పెరిగిందన్నారు. దేవాలయ అభివృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలను మంత్రికి విన్నవించారు. అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మకర్తలు దేవాలయ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. అంతకు ముందు మంత్రి, ఎమ్మెల్యే ప్రధానాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన నల్ల వెంకన్న, ధర్మకర్తలను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేసీ నారాయణరెడ్డి, ఆర్డీవో ఇడుకోజు వెంకటాచారి ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పుల్లెంల పద్మముత్తయ్య, సర్పంచ్ మల్గ రమణబాలకృష్ణ, ధర్మకర్తలు రేగట్టె నర్సిరెడ్డి, రాధారపు విజయలక్ష్మి, మేకల వెంకట్ రెడ్డి, యామ దయాకర్, బాలెం భిక్షం, నాంపల్లి శ్రీనివాస్, ఆమనగంటి వెంకట్‌రెడ్డి, గౌలీకార్ శ్రీనివాస్, గాదె లతీఫ్, గడ్డం పశుపతి, కనుక సహానీ, కొల్లోజు శ్రీనివాస్‌చారి, ఎంపీటీసీ నల్ల అనిత, మార్కెట్ వైస్ చైర్మన్ ఎండీ.రహీంఖాన్, ఎండోమెంట్ ఏసీ సులోచన, దేవాలయ ఇనX చార్జి ఈవో సైకం అంజనారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, కమ్మంపాటి వెంకటయ్య, వంపు శివ, చిక్కుళ్ల శంకర్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

అర్చక అభివృద్ధి ప్రదాత కేసీఆర్ : ఉపేంద్ర శర్మ



డైరీ ఆవిష్కరిస్తున్న అర్చకులు

నల్లగొండ కల్చరల్, జనవరి 3 : అర్చకుల స్థితిగతులను గుర్తెరిగి వారి అభివృద్ధికి బాటలు వేసిన ప్రదాత సీఎం కేసీఆర్ అని తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. తెలంగాణ అర్చక సమాఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన 2018 అర్చక సమాఖ్య నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మట్లాడారు. 2015 జనవరి 9వ తేదీన వరంగల్ జిల్లాలో చిన జీయర్ స్వామి సమక్షంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు అర్చకుల అభివృద్ధి కోసం, దేవాలయాల పునరుద్ధరణకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని అన్నారు. 6-ఏ.బీ.సీ దేవాలయాల్లో పని చేస్తున్న 5,625 మంది అర్చక ఉద్యోగులకు 65-ఏ ద్వారా వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6వేల దేవాలయాలను ధూప దీప నైవేద్యం కిందకు తీసుకువచ్చేందుకు పోస్టులను మంజూరు చేశారన్నారు. తెలంగాణలోని దేవాలయాలైన యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, వేములవాడ, కొండగట్టు వంటి ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించారని, గ్రామీణ ప్రాంతాల దేవాలయాల జీర్ణోద్ధరణకు రూ.182కోట్లు ఖర్చు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్చకుల పిల్లల వివాహానికి, గృహ నిర్మాణానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.100 కోట్లు కేటాయించారని, అర్చకులు రిటైర్ అయితే రూ.4 లక్షలు ఇవ్వటానికి జీఓ విడుదల చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ అధ్యక్షుడు పెన్నా మోహన్‌శర్మ, జిల్లా అధ్యక్షుడు చిలకమర్రి శ్రవణ్‌కుమారాచార్యులు, వీరభద్రశర్మ, శంకర శాస్త్రి, సత్యనారాయణ శర్మ, శఠగోపాలాచార్యులు, సిరిప్రగడ శ్రీనివాస్ శర్మ, కారంపూడి మోహనాచార్యులు, పద్మనాభాచారి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందే స్వామిని దర్శించుకున్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలి

కనగల్, జనవరి 3 : తక్కువ పెట్టుబడులతో సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ రైతులకు సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బుధవారం రేగట్టె గ్రామంలో రైతులకు వర్మీ కంపోస్టు, డెయిరీ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడితే పర్యావరణ రక్షణతో పాటు నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు. శిక్షణా తరగతుల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ జనార్ధనX , విశ్రాంత సీఐ అంజయ్య, మాజీ జడ్పీటీసీ సంజీవ, ఎస్ఐ నర్సింహులు, పిచ్చయ్య, సురేష్, కాశయ్య, భిక్షం, రైతులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

కనగల్, జనవరి 3 : జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్య, ఉపాధి, చట్టసభల్లో సీట్లు కేటాయించాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంశపారపర్య, గుత్తాధిపత్య రాజకీయాలు సమాజానికి మంచివి కావన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నకిరేకంటి కాశయ్యగౌడ్, భి క్షపతిగౌడ్, శ్యాంసుందర్, శ్రీను పాల్గొన్నారు.

రాములు సేవలు మరువలేనివి

నల్లగొండ స్పోర్ట్స్, జనవరి 3 : ఎన్జీ కళాశాల విశ్రాంత కామర్స్ లెక్చరర్ ఎస్. రాములు ఆకస్మికంగా మృతిచెందడం బాధాకరమని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ అన్నారు. బుధవారం మైదానంలో రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

విద్యా సదస్సును విజయవంతం చేయాలి

- గంట్ల అనంతరెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 3 : ట్రస్మా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెనXస్‌లో ఈ నెల 7న నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట్ల అనంతరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల్లో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న నిరుపేద ఉపాధ్యాయులు ముగ్గురికి వంద గజాల చొప్పున ఇళ్ల స్థలాలను మంత్రి జగదీష్‌రెడ్డి నుంచి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అవయవదాన ప్రమాణం ఉంటుందన్నారు. అనంతరం సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా మంత్రి జగదీష్ రెడ్డి, ఎస్‌సీఆర్‌టీ ప్రొఫెసర్లు, డీఈవో చైతన్య జైనితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల వ్యవహర్తలు, ఉపాధ్యాయులు, సిబ్బంది విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శులు ఎండీ.అజీజ్ షరీఫ్, బంగారు భాస్కర్, భిక్షమయ్య, ముక్కాముల నర్సింహా యాదవ్, జీవీ.రావు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గంట్ల అనంతరెడ్డి

సంక్షిప్తం

'లారీయార్డులో సమస్యలు పరిష్కరించాలి'

దామరచర్ల, జనవరి 3: మండలంలోని వాడపల్లి గ్రామపంచాయతీ సమీపంలోని ఇండియా సిమెంట్ పరిశ్రమ పరిధిలోని లారీయార్డులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు యాజమాన్యాన్ని బుధవారం కోరారు. మూడు దశాబ్దాలుగా లారీయార్డు సమీపంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొన్నామని తెలిపారు. పరిశ్రమలో సరుకు రవాణాకు వచ్చే వాహనాలు పెద్ద సంఖ్యలో ఇండ్ల సమీపం నుంచి రాకపోకలు సాగిస్తుండటంతో దుమ్ముదూళి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. లారీయార్డులో మరుగుదొడ్లు లేకపోవటంతో వాహనదారులు ఇండ్ల సమీపంలోనే మూత్ర విసర్జన చేస్తుండటంతో తీవ్ర దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని యాజమాన్యం స్పందించి సమస్యను పరిష్కరించాలని లారీయార్డువాసి సత్యనారాయణ కోరారు.

ఎమ్మార్పీఎస్ వంటావార్పు నేడు

మాడ్గులపల్లి, జనవరి 3: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వంటవార్పు కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు దర్శనం శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలనుంచి యువకులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



పశువులకు టీకాలు వేయించాలి

నాగార్జునసాగర్, జనవరి3: పశువులకు తప్పని సరిగా టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ కేశవ్ అజ్మీరా రైతులకు సూచించారు. చలికాలంలో పశువులకు వచ్చే కాళ్లు, మూతి వాపు వ్యాధులకు నివారణ టీకాలను పెద్దవూర మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బుధవారం వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ఆయన వెంట పశువైద్యాశాల సిబ్బంది ఉన్నారు.

పెద్దవూర: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బధవారం పశువులకు, గేదెలకు గాలికుంటి వ్యాధి టీకాలను డాక్టర్ కేశవ్ అజ్మీరా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు తీవ్ర జ్వరం రావడం, గిట్టలు, నోట్లో పుండ్లు రావడం జరుగుతుందన్నారు. వ్యాధి లక్షణాలను బట్టీ ముందుగానే వాక్సిన్లు వేయించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది కృష్ణయ్య, మున్నీసాబేగం ఉన్నారు.

'సావిత్రీబాయిపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి'



మిర్యాలగూడలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్, జనవరి 3: సామాజిక రుగ్మతలపై పోరాడిన వీరవనిత సావిత్రీబాయిపూలే అని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బీసీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సావిత్రీబాయిపూలే జయంతి వేడుకల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పందిరి కృష్ణకుర్ర విష్ణు, పెద్దిశ్రీనివాస్, నాగభూషణం, వెంకటకృష్ణ, తిరుమలగిరి వజ్రం, గోపి, సూర్య, శ్రీను పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యలో నిర్వహించిన కార్యక్రమంలో గాదె పద్మమ్మ, ఖమ్మంపాటి శంకర్, శ్రీకాంత్, నవీన్, బాలమురళి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్య గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కాకునూరి రామకృష్ణగౌడ్ శ్రీనివాస్ యాదవ్, సురేష్ పాల్గొన్నారు.

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వస్కుల మట్టయ్య, డాక్టర్ రాజు, డబ్బికార్ మల్లేష్ పాల్గొన్నారు.

వేములపల్లి: సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3ను జాతీయ మహిళాదినంగా ప్ర కటించాలని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యుడు రెమడాల పరుశురాములు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో టీమాస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, దివ్య, వైష్ణవి పాల్గొన్నారు.

దామరచర్ల, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో టీమాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్‌నాయక్, చంద్రశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

వాడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్X ఎం శ్రవణ్‌కుమార్, కోటయ్య, రాధిక, గౌపాల్గొన్నారు.

త్రిపురారం: మండల కేంద్రంలోని జిల్లా పరిషతX ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఇండిపెండెX్స యూతX ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, కందిమళ్ల దామోదర్, మధు, రాజేష్, శివ, శ్రీకాంతX , కోటేష్, వెంకటేశ్వర్లు, భాషపాక పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): బుధవారం సావిత్రీ పూలే 187వ జయంతిని స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచX నల్లబోతు జయమ్మ, అంజయ్య, ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం ఖలీల్, శోభారాణి, పరమేష్ పాల్గొన్నారు.

పెద్దవూర: భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని మండల వనరుల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో ఇరుమాది పాపిరెడ్డి, దేవేందర్, పల్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి ఉన్నారు.



హాలియాలో జయంతి నిర్వహిస్తున్న నాయకులు

హాలియా: సావిత్రిబాయి పూలే జయంతిని బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హాలియాలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి నియోజకవర్గ అధ్యక్షుడు జువ్వాజి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెరుపల్లి ముత్యాలు, పొదిలి శ్రీనివాస్, అవుతా సైదులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యలో నిర్వహించారు. కార్యక్రమంలో కారంపుడి ధనమ్మ చెన్ను రమణ, చంద్రగిరి లక్ష్మి, నాగమ్మ, సైదమ్మ, పావని, మాధవి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు: సావిత్రిబాయిపూలే జయంతిని మండలకేంద్రంలో బుధవారం జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో బత్తుల సూరయ్య, పెద్దమాము రాజు, నవీనX కుమార్, కొండేటి శ్రీను, బొజ్జ చిన్నా పాల్గొన్నారు.

గుర్రంపోడు: కొప్పోలు జిల్లాపరిషతX ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయీ పూలే జయంతిని నిర్వహించారు. బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాసులు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, నక్క యుగేందర్, వెంకటేశ్వర గుప్తా, మంజూల, మాధవిలత, ఫాతిమా, ప్రశాంతి పాల్గొన్నారు.



గుర్రంపోడులో..



వాడపల్లిలో ..



వేములపల్లిలో

ఆయకట్టు చివరి భూములకు నీరందించాలి

హాలియా, జనవరి 3: ఎడమ కాల్వ పరిధిలోని చివరి భూములకు కూడా నీరందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మిర్యాలగూడ ఎనX ఎస్‌పీ కార్యాలయ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పండ్ల, కూరగాయల తోటల రాష్ట్ర కన్వీనర్ కూనX రెడ్డి నాగిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎడమ కాల్వ మొదటి, రెండో తూముల కింద రైతాంగ భూములు ఎండుతున్నా పాలకులకు పట్టింపు లేదని అవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ కాల్వ ద్వారా కిందికి నీటి విడుదల జరుగుతున్నా దాని పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు నింపేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. గురువారం జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, రామాంజిరెడ్డి, పంతునాయక్, జాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కూనX రెడ్డి నాగిరెడ్డి

సకాలంలో రైతులకు రుణాలు అందించాలి

నల్లగొండ టౌన్, జనవరి3: రబీకి రైతులందరికీ సకాలంలో రుణాలు అందించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యం సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఖరీ ఫ్‌లో రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు వెనుకంజలో ఉన్నందున రబీలో అలాంటి పరిస్థితులు పునరావృతం గాకుండా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో కె.సత్తెమ్మ, బ్యాంకుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20

Cinemax AMEERPET 11.15,8.00,10.40
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ATTAPUR 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
LAXMIKALA CINEPRIDE 11.30,2.45,6.30,9.45
ASIAN - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00

Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
MULTIPLEX BVK LANGAR 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHANKAR చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్తగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHANKAR చింతల్ - 11.30,6.30
PVR 11.00,4.30,11.00
PVR బంజారాహిల్స్ 11.00,7.25
PVR 11.30,5.15,11.00
PVR 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,

Cinemax AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemax SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis ATTAPUR 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
MIRAJ దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
MULTIPLEX BVK LANGAR ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES RELEASE

లోక కల్యాణం కోసం ప్రార్థనలు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రేకల భద్రాద్రి

మిర్యాలగూడ టౌన్, జనవరి 3: లోక కల్యాణం కోసం ప్రార్థనలు చేయాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రేకల భద్రాద్రి అన్నారు. క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికి దైవచింతన ఉంటే సుస్సమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ మర్రి రాజు మాట్లాడుతూ, దేశం కోసం ఈ నెల 5న జిల్లా కేంద్రంలో ఒక్కరోజు ప్రార్థనా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీసీ సభ్యులు పోకల అశోక్, ప్రవీణ్ కుమార్, హన్యానాయక్, జోసఫ్, సంపత్‌మాత్, ఎలీషా, ప్రవీణ్‌కుమార్, చెన్న కృష్ణయ్య, సామ్యేలు, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు

నల్లగొండ విద్య, జనవరి 3: అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కేంద్రంలోని గొల్లగూడ అంధుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు డ్యాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రయాణికులు చేయెత్తిన చోట బస్ నిలపాలి


బస్సును తనిఖీస్తున్న ఆర్ఎం విజయ్‌కుమార్

మిర్యాలగూడ టౌన్, జనవరి 3: ప్రయాణికులు చేయెత్తిన చోట బస్ నిలపాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఈదులగూడ, ఖమ్మం రహదారుల్లో బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల సంక్షేమమే ధ్యేయంగా డ్రైవర్లు, కండక్టర్లు పనిచేయాలని, ఆక్యుపెన్సీ రేటు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. రిజియన్ వ్యాప్తంగా అన్ని డిపోల్లో నూతన బస్సులు అందుబాటులోకి తెచ్చామన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల భాట పట్టించేందుకు సమష్టిగా పని చేయాల్సిన అవసరముందన్నారు. ఆయనవెంట డిపో మేనేజర్ సుధాకర్‌రావు, సీఐ ప్రవీణ్ తదితరులున్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి

ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సిరెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 3: ప్రభుత్వ విద్య బలోపేతంతోపాటు పేద, మధ్య తరగతుల విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మందడి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆయనకు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పేద విద్యార్థుల కోసం ఉచిత బస్‌పాస్, మధ్యాహ్న భోజనం, కళాశాలల్లో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థి పరీక్ష రాసేలా ఫీజును రద్దు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ్‌కుమార్, పద్మావతి, శిల్ప, విజయలక్ష్మి, జ్యోతి, మునావర్, నుస్రత్ , శోభారాణి, మృదుల, దేవమణి, అయేషా, మంగమ్మ, మోహన్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నర్సిరెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు


దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 7, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.


మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృంద కార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

15నుంచి రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ టోర్నమెంట్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

మిర్యాలగూడ టౌన్, జనవరి 3 : మిర్యాలగూడ క్రికెట్ క్లబ్(ఎంసీసీ) ఆధ్వర్యంలో ఈ నెల 15నుంచి రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎంసీసీ సభ్యులు తెలిపారు. పట్టణంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అమ్మ హాస్పిటల్ సౌజన్యంతో పట్టణంలోని ఎన్నెస్పీ క్రీడా మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనదలిచిన వారు ఈ నెల 12వ తేదీలోపు తమ జట్ల పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు అందచడంతో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌కు రూ.10వేల నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 7893134951 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. అనంతరం అమ్మ హాస్పిటల్ చైర్మన్ ఎంఎం.ఖాన్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండీ.అతీఫ్, జాని, గౌస్, హమ్ము పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ముత్యాల ముగ్గుల పోటీ

నల్లగొండ తేదీ మార్పు

ఏబీఎన్ 'ఆంధ్రజ్యోతి', జగిని టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ తేదీ మారినది గమనించగలరు. 7-1-2018 ఆదివారం నిర్వహించాల్సిన పోటీ ఒకరోజు ముందుగా అనగా 6-1-2018 శనివారం ఉదయం 9గంటల నుంచి 12 గంటల సమయానికి మార్చడమైనది. మహిళలు అధికంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయగలరు. ఆడపడుచులు శనివారం ఉదయం ఎన్జీ కాలేజీలో నేరుగా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

సూర్యాపేట, భువనగిరి జిల్లాలలో యథావిధిగా ఆదివారం (7-1-2018న) నిర్వహించబడును.

- బ్రాంచి మేనేజర్

ఓడీఎఫ్ పట్టణాలుగా నల్లగొండ, మిర్యాలగూడ

రామగిరి/మిర్యాలగూడ టౌన్, జనవరి3 : నల్లగొండ మునిసిపాలిటీని కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ పట్టణంగా బుధవారం ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి హైదరాబాద్ మునిసిపల్ ఉన్నత శాఖ కార్యాలయ అధికారులతోపాటు నల్లగొండ మునిసిపల్ అధికారులకు ఉత్తర్వులు అందాయి. ఐదు రోజుల క్రితం క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ కౌన్సిల్ బృందం జిల్లా కేంద్రానికి చేరుకుని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై పరిశీలించి నివేదికను కేంద్రానికి అందించారు. నివేదికను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం నల్లగొండ మునిసిపాలిటీని ఓడీఎఫ్‌గా ప్రకటించిందని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ మునిసిపాలిటీని సైతం ఓడీఎఫ్ పట్టణంగా కేంద్రప్రభుత్వం ప్రకటించినట్లు మునిసిపల్ కమిషనర్ సత్యబాబు తెలిపారు. కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు.

పాస్‌పోర్టు కార్యాలయ ఏర్పాటుకు భవన పరిశీలన



భవనాన్ని పరిశీలిస్తున్న జేసీ నారాయణరెడ్డి తదితరులు

నల్లగొండ టౌన్, జనవరి3 : జిల్లాకేంద్రంలో కొత్తగా మంజూరైన పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన భవనాన్ని జేసీ నారాయణరెడ్డి ఆర్డీఓ, పాస్‌పోర్ట్ ఆఫీసర్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. మెప్మా కార్యాలయ భవనం పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అందులోనే పోస్టాఫీసును సైతం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ జనరల్ పోస్ట్‌మాస్టర్ ఎం.ఎ లీశా, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.